గిరిజన గ్రామంలో..



గృహప్రవేశ మహోత్సవం

- 90శాతం ఆదివాసీ గ్రామంగా బెండాలపాడు
- పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అర్హులందరికీ ఇళ్లు
- నేడు ఇళ్ల ప్రారంభోత్సవం చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- అనంతరం దామచర్లలో భారీ బహిరంగ సభ
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- 1200 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు
- పలుచోట్ల ట్రాఫిక్ మళ్లింపు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ జితేష్



కొత్తగూడెం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) / చంద్రుగొండ : ఏజెన్సీ ప్రాంతం.. గిరిజన గ్రామం.. అత్యధికమంది అర్హులుగా ఉన్నది గిరిజనులే.. ఆ గ్రామం పండుగ వాతావరణం సంతరించుకుంది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాల్లో ఒకటైన ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం జరగనుంది. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామాన్ని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మొత్తం మండలంలో 968 ఇళ్లను మంజూరు చేయగా.. పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన బెండాలపాడులోనే 310 ఇళ్లను మంజూరు చేశారు. వాటిల్లో 58 ఇళ్ల స్లాబులు పూర్తికాగా.. 86 ఇళ్లు రూఫ్ లెవల్, 150 ఇళ్లు బేస్‌మెంట్ లెవల్‌లో ఉన్నాయి. కాగా రాష్ట్రంలోనే అతి తక్కువ కాలంలో అత్యధిక ఇళ్లను పూర్తి చేసిన గ్రామం కూడా ఇదే కాగా.. నేడు సీఎం చేతులమీదుగా ఆ గ్రామంలో గృహప్రవేశ మహోత్సవం నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా వేముల పర్యటనను ముగించుకున్న అనంతరం సీఎం హెలీకాప్టర్‌లో మధ్యాహ్నం 2.20కు బెండాలపాడుకు చేరుకుంటారు. గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని బచ్చల నర్సమ్మ, బచ్చల రమణ అనే ఇద్దరు లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించి.. వారితో మాట్లాడతారు. అనంతరం అదే గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పైలాన్‌ను ఆవిష్కరించి.. ఆ తర్వాత దామరచర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. కాగా సీఎం పర్యటనకు సంబంధించి ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. సుమారు 10 ఎకరాల్లో సభాస్థలి, ప్రాంగణంలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. 1200 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మారుమూల గిరిజన ప్రాంతమైన బెండాలపాడుకు ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టమని, ఇది ఆ గ్రామ ప్రజలకు సంతోషకరమైన, గుర్తుండిపోయే రోజవుతోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బెండాలపాడు గ్రామంలో

(... మిగతా 6వ పేజీలో)



సీఎం ప్రారంభించడం ఆనందంగా ఉంది..

బచ్చల నర్సమ్మ, బెండాలపాడు

సీఎం మా గ్రామానికి వచ్చి మా ఇళ్లను ప్రారంభించడం ఆనందంగా ఉంది. తరతరాలుగా పూరి గుడిసెల్లోనే మా కుటుంబాలు జీవిస్తున్నాయి. మా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాం. ఆ ఇంటిని సీఎం సమక్షంలో గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉంది.



ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..

బచ్చల రమణ, బెండాలపాడు

నాకే కాకుండా గ్రామంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఈ ప్రభుత్వానికి మా గ్రామం రుణపడి ఉంటుంది. పక్కా ఇళ్లు నిర్మించుకునే స్థోమత లేక ఏళ్లగా పూరిళ్లలోనే జీవనం సాగిస్తున్న మా పట్ల ఎమ్మెల్యే జారె కరుణించి మా గ్రామాన్ని దత్తత గ్రామంగా గుర్తించి మా అందరి ఇళ్లు మంజూరు చేయడం సంతోషంగా ఉంది. మా అందరి తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు.

'ఇందిరమ్మ' బిల్లులు..

ఇతరుల ఖాతాల్లోకి!

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో వెలుగులోకి

- తమ అకౌంట్లలో జమవక లబ్ధిదారుల్లో ఆందోళన
- న్యాయం చేయాలంటూ అధికారులను ఆశ్రయిస్తున్న వైనం

సత్తుపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు.. తమ ఖాతాల్లో కాకుండా ఇతరుల ఖాతాల్లో జమవుతుండటంతో కొందరు లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారు అధికారులను ఆశ్రయిస్తున్నారు. సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలో ఈ రకంగా బిల్లు జమ కావటంతో అధికారులు కూడా దీనిపై దృష్టి సారించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి ఆధార్ నెంబర్ లింక్ అయిన బ్యాంకు ఖాతా నెంబర్లను మునిసిపల్ సిబ్బంది ఆన్‌లైన్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన లబ్ధిదారులకు దశల వారీగా బిల్లులు మంజూరవుతున్నాయి. బేస్‌మెంట్ స్థాయిలో పూర్తయిన ఇళ్లకు సంబంధించి మొదటి విడతగా రూ.లక్ష జమ కావాల్సి ఉంది. ఈ క్రమంలో కొందరు బేస్‌మెంట్ వరకూ పని పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్న క్రమంలో వారికి రూ.లక్ష జమయినట్లు సమాచారం అందింది. దీంతో బ్యాంకుకు

(మిగతా 8వ పేజీలో)

ఇళ్ల నిర్మాణానికి..

ఒక్క రూపాయి లంచం ఇవ్వొద్దు


- ఎవరైనా అడిగితే ఫిర్యాదు చేయండి
- స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్
- కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో పర్యటన
- నిర్మాణంలోని ఇందిరమ్మ గృహాల పరిశీలన

6



పంటలకు వాన దెబ్బ!

- రైతన్నను దెబ్బతీస్తున్న భారీవర్షాలు
- మునుగుతున్న పలు పైర్లు
- జిల్లాలో 9,282 ఎకరాల్లో పంటలు ధ్వంసం



ఏన్కూరులో పత్తిపంటలో నిలిచిన వాన నీరు

ఖమ్మం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పచ్చగా పెరుగుతున్న పలు పైర్లను భారీ వర్షాలు దెబ్బతీస్తున్నాయి. వాగులు, ఏర్లు పొంగి ప్రవహిస్తుండటంతో పచ్చని చేలు నీటిపాలవుతున్నాయి. ప్రస్తుతం అవి ఎదుగుతున్న తరుణంలో వరుసగా వస్తున్న వర్షాలు నీట మునిగి నష్టం చేస్తుండగా కొన్ని పంటలు ఎర్రబడి తెగుళ్ల బారిన పడుతున్నాయి. రూ.వేలకు వేలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న రైతులకు భారీవర్షాలు పంటల ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాగులు, చెరువుల వెంట ఉన్న వరి, పత్తి, పెసర, ఇతర పంటలు వర్షాలకు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు గత నెలతోపాటు గత రెండురోజులుగా పడిన వర్షాలతో పలు పంటలు ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికసర్వే నిర్వహించగా.. ఆ ప్రకారం 9,282 ఎకరాల్లో పంటల నష్టం జరిగినట్లు అంచనా వేశారు. ప్రస్తుతం పూర్తిస్థాయి సర్వే జరుగుతోంది. ప్రాథమిక లెక్కల ప్రకారం.. జిల్లాలో 6,659మంది రైతులు 9,282 ఎకరాల్లో పలు పంటలు కోల్పోయారు. 4,127 మంది రైతులు 5358 ఎకరాల్లో వరి, 1897 మంది రైతులు 3039 ఎకరాల్లో పత్తి, 530మంది రైతులు 877 ఎకరాల్లో పప్పుధాన్యాల పంటలు, ఐదుగురు రైతులు 8ఎకరాల చొప్పున మిర్చి నష్టపోయినట్టు అంచనా వేశారు. అయితే క్షేత్రస్థాయిలో రైతువారీగా జరిగినష్టంపై అంచనా వేస్తున్నారు. మొత్తం పంటల వారీగా జరిగిన నష్టంపై రెండురోజుల్లో పూర్తవుతుందని జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. అయితే 30శాతంపైగా జరిగిన పంటల నష్టంపై వ్యవసాయశాఖ సర్వే అనంతరం పరిహారానికి జాబితా సిద్ధం చేయనుంది.



మండలాల వారీగా నష్టంపై ప్రాథమిక లెక్కలివీ..

మండలం	రైతులు	ఎకరాలు	మండలం	రైతులు	ఎకరాలు
కూసుమంచి	4,318	5,143	నేలకొండపల్లి	197	263
సింగరేణి	870	1,760	మధిర	120	160
ముదిగొండ	287	587	ఖమ్మం రూరల్	50	85
తల్లాడ	295	555	ఖమ్మం అర్బన్	37	74
తిరుమలాయపాలెం	207	290	ఏన్కూరు	30	50
ఎర్రుపాలెం	118	275	రఘునాథపాలెం	30	50

6

పైన పటారం..

లోన లొటారం!

- మరమ్మతులు చేసినా జిల్లా ఆస్పత్రి భవనాన్ని వదలని లీకేజీలు
- నిష్ప్రయోజనంగా రూ.26లక్షల నిధులు..



లీక్ ప్రొఫెషనల్ ట్రీట్‌మెంట్ చేసిన జిల్లా ఆస్పత్రి పాత భవనం స్లాబ్



మరమ్మతులు చేసినా కురుస్తున్న వాననీరు

ఖమ్మం కలెక్టరేట్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఖమ్మం జిల్లా జనరల్ ఆస్పత్రి భవనానికి లీకేజీలు ఏర్పడుతున్నాయి. 1964లో నిర్మించిన ఈ భవనాన్ని ప్రస్తుతం ఆస్పత్రి వివిధ విభాగాలకు వినియోగిస్తున్నారు. అయితే గతేడాది ఈ భవనం టెర్రస్‌కు లీక్ ప్రొఫెషనల్ ట్రీట్మెంట్ చేయాలని టీఎస్ఎంఎస్ఐడీసీ అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. రూ.26.48లక్షలతో ప్రతిపాదనలు పంపగా ఈ మొత్తానికి అనుమతి లభించింది. జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ భవనాన్ని 1964లో నిర్మించారు. ప్రస్తుతం స్లాబ్ దెబ్బతినడంతో వాననీరు కారుతోందని నివేదిక ఆధారంగా లీక్‌ప్రూఫ్ ట్రీట్మెంట్ కోసం అప్పటి కలెక్టర్ గౌతమ్ నిధులను మంజూరు చేయించారు. టెర్రస్ లీక్ ట్రీట్మెంట్ పనులను టీఎస్ఎంఎస్ఐడీసీ అధికారులు నిర్వహించారు. మొత్తం డబ్బులను వినియోగించారు. స్లాబ్‌పై ప్రత్యేకంగా ప్యాక్ వేసి కురవకుండా నీళ్లు లీకవకుండా పనులు చేశారు. కానీ ఏడాది తిరక్కుండానే అది

(మిగతా 8వ పేజీలో)

నిజాంపై గళమెత్తిన..

దక్కన్ సర్దార్



- తొలి ఉక్కుమనిషిగా జమలాపురం కేశవరావుకు పేరు
- గాంధీజీ స్ఫూర్తితో పోరాడి.. ప్రజల గుండెల్లో నిలిచిన యోధుడు

నేడు జమలాపురం కేశవరావు జయంతి

వివరాలు : 7లో



మహిమూదా (ఫైల్)

బెట్టింగ్ చిచ్చు

- పచ్చని సంసారంలో అగ్గి రాజేసిన ఆన్‌లైన్ జూదం
- ప్రశ్నించిన భార్యను హత్య చేసిన వైనం.. బూర్గంపాడులో దారుణ ఘటన

వివరాలు : 7లో

యూరియా కోసం..

- ఉమ్మడి జిల్లాలో పలు సొసైటీల ఎదుట రైతుల బారులు
- సరఫరా చేయాలని ఆందోళనలకు దిగుతున్న వైనం

వివరాలు : 7లో



నిజాంపేటలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

గోదావరి దోబూచులాట!

- తొలుత నిలకడగా.. ఆ తర్వాత తగ్గుముఖం
- మళ్లీ పెరిగి.. తగ్గుతున్న నీటిమట్టం



భద్రాచలం వద్ద తగ్గుముఖం పట్టిన గోదావరి ప్రవాహం

భద్రాచలం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి)

భద్రాచలం వద్ద గోదావరి దోబూచులాడుతోంది. గత 24గంటలుగా తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం అనూహ్యంగా కొద్ది సమయం పాటు పెరిగి మళ్లీ నిలకడగా ఉండి ఆ తర్వాత తగ్గుముఖం పట్టింది. సోమవారం అర్ధరాత్రి 12గంటలకు 41.6అడుగులున్న గోదావరి నీటిమట్టం మంగళవారం ఉదయం 6 గంటలకు 40.9 అడుగులకు తగ్గింది. అనంతరం ఒక గంటపాటు నిలకడగా ఉండి 8 గంటలకు 41 అడుగులకు చేరుకుంది. మళ్లీ మూడు గంటల పాటు 41 అడుగుల వద్ద నిలకడగా ఉన్న గోదావరి.. మళ్లీ మధ్యాహ్నం 12 గంటలకు 41.1 అడుగులకు పెరిగింది. గంటపాటు నిలకడగా ఉండి మళ్లీ 2 గంటలకు 41.2 అడుగులకు పెరిగి మరో గంటపాటు నిలకడగా ఉంది. అనంతరం మూడు గంటలకు 41.6 అడుగులకు పెరిగింది. ఈ సమయంలో భద్రాచలం వద్ద గోదావరి 8,72,255 క్యూసెక్కుల వరద నీరు కిందికి ప్రవహించింది. అనంతరం మూడు గంటల పాటు 41.6 అడుగుల వద్ద నిలకడగా ఉన్న గోదావరి నీటిమట్టం 6 గంటలకు 41.5 అడుగులకు తగ్గింది. రాత్రి 7 గంటలకు 41.4, 11గంటలకు 40.50 అడుగులకు తగ్గగా రాబోయే 24గంటల్లో మరింతగా తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా గోదావరి స్నానఘట్టాల నుంచి వరద నీరు తగ్గుముఖం పడుతుండటంతో స్నానఘట్టాలన్ని ఒండుమట్టితో దర్శనమిస్తున్నాయి.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం

» ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్‌ను అభినందించిన ఎమ్మెల్యే వెంకట్రావు



ప్రభాకర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

భద్రాచలం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఖాళీ సమయంలో గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతలో చైతన్యం నింపుతున్న సూర్యాపేట జిల్లా గోరంట్ల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ సేవలు మరువలేనివని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ధూమపానం మద్య పానం ఆరోగ్యానికి హానికరమని, నో డ్రగ్స్, సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను పంచుతూ చేతిలో మైకు పట్టుకుని చిత్రశేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌ను అభినందించారు.

దీపావళి నాటికి కేఎంసీ గ్యారేజీ

» నగరానికి కావాల్సిన మేరకు వాహనాల కొనుగోలు

» గ్యారేజీకి శంకుస్థాపన చేసిన మేయర్, కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఖమ్మంనగరపాలక సంస్థలో అధిక సంఖ్యలో అనేక వాహనాలు ఉన్నా వాటికి సొంతంగా గ్యారేజీ నిర్మాణం చేసుకోవటం మంచి నిర్ణయమని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ పారిశుధ్య, ఇతర వాహనాల మరమ్మతుల కోసం కేఎంసీ కార్యాలయంలో రూ.2కోట్లతో గ్యారేజీని నిర్మాణం చేసేందుకు మంగళవారం మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న జనాభా మేరకు నివాసాలు, ప్రాంతాలు పెరుగుతున్నాయన్నారు. విలీన ప్రాంతాల్లోను మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టేందుకు కావాల్సిన మేరకు పారిశుధ్య నిర్వహణ వాహనాలు ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్లు, లేడర్లు, ట్యాంకర్లు కొనుగోలు చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ గ్యారేజీని ఎన్ని రోజుల్లో నిర్మాణం చేస్తారని కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. దీపావళి నాటికే కేఎంసీకి నూతన గ్యారేజీ అందుబాటులోకి రావాలని ఆదేశించారు. అందుకు కాంట్రాక్టర్ శ్రీధర్ అంగీకరించారు. నాణ్యతతో పనులు చేపట్టాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రావు, ఈఈ కృష్ణలాల్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, డీఈ ధరణిలాల్, సిబ్బంది పాల్గొన్నారు.



కేఎంసీ గ్యారేజీకి శంకుస్థాపన చేస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ

ఒక్క రూపాయి లంచం ఇవ్వొద్దు

» స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్

కూసుమంచి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లనిర్మాణంలో ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వొద్దని, అడిగితే ఫిర్యాదు చేయాలని స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ ఎండీ వీ.పీ.గౌతమ్ తెలిపారు. మంగళవారం మండలంలోని నాయకన్‌గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో ముచ్చటించారు. ఇళ్ల నిర్మాణాల్లో ఇబ్బందులు కలుగుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లుల జమ అవుతున్నాయా అంటూ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు వివిధ దశల వరకు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అంటూ లబ్ధిదారులను ప్రశ్నించారు. ఏఒక్కరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేదని, ఖాతాల్లో జమ అయిన మొత్తం ఇంటి నిర్మాణానికే వాడాలని సూచించారు. ఇప్పటికీ అయిన ఖర్చు, ఇంకా అయ్యే ఖర్చు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం సరఫరా చేస్తుందని రవాణా ఖర్చులు లబిధదారులు భరించుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు వెంట వెంటనే ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకోవాలని తెలిపారు.

ఈసందర్భంగా మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ఎన్ని మంజూరు అయ్యాయి? వాటి పురోగతిపై ఎంపీడీవో రామచంద్రరావును అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతి సాధించేందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమైసంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. వివిధ దశలను బట్టి వెంటనే రికార్డు చేసి లబ్ధిదారులకు బిల్లులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గడులోగా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రామచంద్రరావు, హౌజింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీ దామోదర్, లింగారెడ్డి, బీష్మాచారి తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న వీపీ.గౌతమ్

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌కు ప్రభుత్వ ఉద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు డీవైఎస్‌వో పరంధామరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం 2025-2026 ఏడాదికి గాను మొత్తం 19 క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9వ, 10వ తేదీల్లో హైదరాబాద్ జింఖాన్ క్రీడా మైదానంలో మొదటి రోజు, అదేవిధంగా లాల్ బహదూర్ స్టేడియంలో రెండో రోజు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఆసక్తి గల రెగ్యులర్ ఉద్యోగులు పూర్తి వివరాల పత్రంతో సంబంధిత శాఖ ఉన్నతాధికారి అనుమతితో భద్రాద్రి ఐడీవోసీలోని జిల్లా యువజన కార్యాలయం జి-19 నందు బుధవారం సాయంత్రం లోపు సంప్రదించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9505423226 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

» సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్

ఖమ్మం సంక్షేమ విభాగం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మున్సిపల్‌శాఖలో పనిచేసే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కోరారు. మంగళవారం ఖమ్మం మంచికంటి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, తుమ్మా విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామయ్యను దర్శించిన ఏపీ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్



రామాలయంలో కూన రవికుమార్

భద్రాచలం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ఏపీ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు సంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలుకగా దేవస్థానం తరఫున కండు వ, స్వామి వారి ప్రసాదాన్ని దేవస్థానం పర్యవేక్షకులు లింగాల సాయిబాబా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు కోటి రామస్వరూప్ రాఘవాచార్య, అర్చకులు అమరవాది వెంకట్రామన్, ఇరు రాష్ట్రాలకు చెందిన టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాసన్, అబ్బినేని శ్రీనివాసరావు, వల్లబనేని చందు, తాళ్లూరి చిట్టిబాబు, రేపాక రాంబాబు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

పాల్వంచ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కేటీపీఎస్, బీటీపీఎస్, వైటీపీఎస్ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి ఈ నెల 10న జరుగనున్న ఎన్నికలకు గాను నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ముగిసింది. పాల్వంచ కేటీపీఎస్ కాంప్లెక్స్‌లోని కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాలయంలో చివరి రోజున అభ్యర్థులు అధిక సంఖ్యలో తమ నామినేషన్లను దాఖలు చేశారు. నేటి వరకు 13 పోస్టులకు గాను మొత్తం 46 నామినేషన్లు దాఖలయ్యాయి. జనరల్ కేటగిరీ- 23, ఎస్సీ జనరల్-07, ఎస్సీ ఉమెన్-03, ఎస్టీ జనరల్-04, జనరల్ ఉమెన్-03, బీసీ జనరల్-06 నామినేషన్లను స్వీకరించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బుధవారం నామినేషన్ల పరిశీలన జరిపి వెంటనే అర్హత కలిగిన నామినేషన్ల ఆధారంగా పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. గురువారం నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించి నిర్దేశిత సమయం తరువాత తుది జాబితాను వెల్లడించి గుర్తులను కేటాయించనున్నారు.

ఈఅండ్ఎం డైరెక్టర్‌గా తిరుమలరావు



సింగరేణి ఈఅండ్ఎం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న తిరుమలరావు

రుద్రంపూర్, (సింగరేణి) సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ ఇంజనీరింగ్ అండ్ మెకానికల్ డైరెక్టర్‌గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్‌ను వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, కార్మిక సంఘా ల నాయకులు, సీఎంవోఏ అధికారులు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తనపై పెట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి సింగరేణి అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

గోవుల గోస

» గ్రాసం లేక దాతల కోసం ఎదురుచూపు

» పోలీసుల తనిఖీల్లో పట్టుకున్న గోవులన్నీ ఇక్కడికే

» మొత్తం 400 వరకు ఆవులు

» స్థలం లేక గోవులకు ఇబ్బందులు



గోశాలలోని గోవులు

ఖమ్మంఖానాపురంహవేలి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యో తి): స్థలం లేక గోశాల లోని గోవులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఉన్న గోవులకే స్థలం లేక నానా ఇబ్బందులు పడుతున్న గోశాలకు పోలీసులు తనిఖీలలో పట్టుబడిన గోవులను సైతం తీసుకురావడంతో స్థలం లేక ఉన్న గోవులతో పాటు పోలీసులు తీసుకొచ్చిన గోవులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గోశాల. నగరంలోని టేకులపల్లి శ్రీ వెం కటేశ్వర గోశాలలో ప్రస్తు తానికి 350 గోవులు ఉండగా గత వారం పోలీసుల తనిఖీలలో 31, మంగళవారం ఖానాపురంహవేలి పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న 32 గోవులను సైతం గోశాలకు తరలించారు. మొత్తం 413 గోవులతో గోశాల స్థలం లేక కిటకిట లాడుతుందని నిర్వాహకులు వాపోతున్నారు. గోశాలలో వాస్తవానికి 250 గోవుల వరకు స్థలం సరిపోతుందని కాని 413 గోవులు ఉండటంతో స్థలం లేక గోవులు నానా ఇబ్బందులు పడుతున్నాయి. గోశాలలో గోవులకు దాణాతోపాటు వాటి సంరక్షణ ఇబ్బందిగా ఉందని గోశాల నిర్వాహకులు యల్లంపల్లి. హనుమంతరా వు, ఆరుట్ల. శ్రీనివాసాచార్యులు తెలిపారు. ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే 1000 గోవులనైనా సంరక్షింస్తామని తెలిపారు. ప్రస్తుతానికి గోవు లకు దాణాతో పాటు స్థల ఇబ్బందులు ఉన్నాయని పలువురు గో సంర క్షకులు సహకారంతో దాణా, వరిగడ్డిని అందిస్తున్నారని గోవుల సంఖ్య పెరగడంతో అవి సరిపోక ఇబ్బందులు తప్పడంలేదని వాపోయారు.

వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ ఆరుబయట కట్టేయాల్సి వస్తుందని, చిన్నపాటి వర్షానికే గోశాలలో స్థలం బురదమయంగా మారుతుందని, అందులోనే గోవులు పడుకోవాల్సి పరిస్థితి ఏర్పడుతుంది. గోవుల సంఖ్య రోజు రోజుకు పెరగడంతో కనీసం గోవులు నిలుచేందుకు స్థలం లేకుండాపోయింది. వసతికి మించి గోవులు ఉండటంతో వాటి సంరక్షణకు మనుషులు లేక, దాణా అందించలేక ఇబ్బందులు తప్పటంలేదని వాపోతున్నారు. నెలలో ప్రతి అమవాస్య నాడు మాత్రమే కొందరు గో ప్రేమికులు గోవులకు దానా, వరిగడ్డి వంటి సామాగ్రిని అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గోశాలకు స్థలం కేటాయించి గోవుల సంరక్షణకు సహకరించాలని గోశాల నిర్వాహకులు కోరుతున్నారు.

గిరిజన గ్రామంలో..

గృహప్రవేశ మహోత్సవం

(5వ పేజీ తరువాయి)

జరగబోయే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలని, గ్రామాన్ని అందంగా అలంకరించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నుంచి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్ల ను మంజూరు చేస్తున్నామన్నారు. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగిందన్నారు. రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి గారు గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారన్నారు. బుధవారం జరిగే గృహ ప్రవేశ వేడుకలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొంటారని తెలిపారు. పొంగులేటి వెం ట గృహ నిర్మాణ శాఖ ఎండీ వీపీ గౌతమ్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లెందు ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనక య్య, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు తదితరులున్నారు.

అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్ జితేష్

సీఎం పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం సీఎం పర్యటన ఏర్పాట్లపై ఆయన అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి బెండాలపాడు గ్రామంలో నిర్వహించే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుందనీ, ఎక్కువ మొత్తంలో పూర్తయిన ఇళ్లలో పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు జరగడం చరిత్రాత్మకమన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బెండాలపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికై అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలు పూర్తికావడం, సీఎం ఈ గ్రామాన్ని సందర్శించడం విశేషమన్నారు. సభా ప్రాంగణానికి వచ్చే లబ్దిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రవాణా, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. మధ్యాహ్నం 12గంటల్లోపు అన్ని బస్సులు సభా ప్రాంతానికి చేరుకోవాలన్నారు. ప్రతీ బస్సుకు ఒక ఇన్‌చార్జ్‌ను నియమించి లబ్ధిదారులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. సభలో అధిక జనసంచారం కారణంగా ఒత్తిడి తలెత్తే అవకాశం ఉన్నందున చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు సభకురాకుండా చూడాలన్నారు. సభ ముగిసిన తర్వాత బస్సుల్లో వచ్చిన లబ్ధిదారులు తిరిగి తమ గమ్యస్థానాలకు చేరేలా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సూచించారు.

పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశాం : ఎస్పీ రోహిత్‌రాజు

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరఫున పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. బందోబస్తు విధులు నిర్వర్తించడానికి వచ్చిన అధికారులు, సిబ్బందితో ఆయన ఓ ఫంక్షన్‌హాలులో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా 1200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించాలని కోరారు. బుధవారం ఉదయం 10:00 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వీఎం బంజర నుంచి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూరు, జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా కొత్తగూడెం నుంచి వీఎం బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు ఏన్కూరు, తల్లాడ, కల్లూరు మీదుగా వెళ్లాలన్నారు. సాధారణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు కలగకుండా పోలీసు వారు చేపట్టిన ట్రాఫిక్ డైవర్షన్‌ను పాటించి, వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆ భూమి మీదకు వెళ్లొద్దు...

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ఎర్రుపాలెం, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): 'మా భూములు దిక్కెవరు' అనే శీర్షికతో శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. తమ ధృవపత్రాలతో పాటు ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో బాధిత రైతు తమకు న్యాయం చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించాడు. మండలంలోని తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి సమీపంలో సర్వే నెంబరు 547లో అటవీభూములున్నాయి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఏకో టూరిజం ద్వారా అటవీభూముల్లో పర్యాటక అభివృద్ధి చేయాలని తద్వారా ఆల యం ప్రసిద్ధికెక్కుతుందని భావించి రూ.5కోట్లతో గతజనవరి 7న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అయితే పర్యాటక భూములకు ఆనుకుని సర్వే నెంబరు9లో రెవెన్యూ భూములున్నాయి. ఈ భూములు మావంటే మావని అటవీ, రెవెన్యూ శాఖల మధ్య ఎప్పటి నుంచో వివాదం ఉంది. కాగా ఈ భూముల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ నిరుపేదలైన 13మందికి ప్రభుత్వం 40 ఏళ్ల కింద అసైన్డుపట్టాలను అప్పగించింది. అప్పటినుంచి భూమిని బాగు చేసుకుని సాగు చేసుకుంటూ భూక్యా బాలాజీ అనే గిరిజన రైతు కుటుంబం జీవిస్తుంది. గత రెండునెలల నుంచి భూమిని ఖాళీ చేయాలని ఈ భూమి అటవీశాఖకు చెందినద ని అటవీ శాఖ అధికారులు నోటీసులు జారీచేశారు. చివరికి ఖాళీ చేయమని నోటీసు ఇచ్చిన అనంతరం ఎక్స్‌కవేటర్ సాయంతో సాగుభూమిలో అటవీ అధికారులు ట్రెంచి కొట్టారు. సమస్య ప్రచురితమైన ఆంధ్రజ్యోతి కథనంతో పాటు రెవెన్యూ శాఖ అందించిన భూమి ధృవపత్రాలతో బాధిత రైతు భూక్యా బాలాజీ అదేరోజు హైకోర్టును ఆశ్రయించాడు. రైతుతరుఫున ప్రముఖ న్యాయవాది ముల్లంగి రామిరెడ్డి హైకోర్టులో ప్రైవేటు కేసును దాఖలు చేశారు. సమస్యను పరిశీలించిన హైకోర్టు సదరు భూమికి మీదకు వెళ్లవద్దని, ఆభూమిపై ఎటువంటి కార్యకలాపాలు జరపరాదని గిరిజన రైతు తరుఫున అటవీ అధికారులకు మంగళవారం తటస్తు ఉత్తర్వులు జారీ చేసింది. అటవీశాఖకు సంబంధించి ప్రిన్సిపల్ సెక్రటరీ, హైదరాబాదు, డివిజనల్ అధికారి, ఖమ్మం జిల్లా అధికారి, ఖమ్మం రేంజర్ అధికారి, మధిర రెవెన్యూశాఖలో ఎర్రుపాలెం తహసీల్దార్‌ను ప్రతివాదులుగా చేరుస్తు ఐదుగురికి నోటీసులు జారీచేసింది. అటవీ, రెవెన్యూశాఖల ఉమ్మడి సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని, అక్టోబరు 6న విచారణ హాజరుకావాలని కోరింది. దీంతో బాధిత రైతు కుటుం బం ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపింది.

ఎకరానికి రూ.50లక్షలు ఇవ్వాలి

» మాజీ ఎంపీ మిడియం బాబూరావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బాబూరావు

మణుగూరు టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఓపెన్ కాస్టు గనుల విస్తరణలో భూములు కోల్పోయిన కొండాపురం, తిర్లాపురం రామానుజవరం, విజయనగరం గ్రామాలల్లో నిష్పక్షపాతంగా ఎంజాయిమెంట్ సర్వే నిర్వహించి ఎకరానికి రూ.50 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని మాజీ ఎంపీ మిడియం బాబూరావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో పార్టీ రాష్ట్ర నాయకుడు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అర్హులైన భూ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీలు అందించాలన్నారు. గత కొండాపురం నుంచి నేటి మణుగూరు ఓసీ విస్తరణ వరకు ఎన్నో అవకతవకలు జరిగాయన్నారు. రెవెన్యూ సిబ్బంది చేతి వాటం కారణంగా అర్హులైన వారికి ఇంకా ప్యాకేజీ అందలేదన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్, జిల్లా పార్టీ కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్య, నిమ్మల తదితరులున్నారు.

గణపయ్య నిమజ్జనానికి..

గంగమ్మ దోబూచులాట

» పెరుగుతూ.. తగ్గుతూ.. మున్నేరు ప్రవాహం

» 16అడుగుల నీటిమట్టం అంచనాలతో ఘాట్ల ఏర్పాటు

» నగరంలోని కాల్వొడ్డు, ప్రకాశ్‌నగర్, ధంసలాపురం, పుట్టకోటలో ర్యాంపులు

» కాల్వొడ్డులోనే కంట్రోల్ రూం

» పనులు పరిశీలించిన మేయర్, ఎస్పీ, కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : భక్తుల పూజలు అందుకుంటున్న బొజ్జ గణపయ్య నవరాత్రుల అనంతరం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ క్రమంలో ఏటా నిమజ్జనం జరిగే ఖమ్మంలోని మున్నేరు ఈ సారి దోబూచులాడుతోంది. వరద పోటు పూట పూటకు మారుతుండటంతో దానికి తగ్గట్టుగా అధికారులు కూడా ఏర్పాట్లలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం వరకు తొమ్మిది అడుగులు ఉండటంతో ఆ మేరకు గణపయ్య నిమజ్జన ఘాట్లు ఏర్పాట్లు చేశారు. కానీ గత 48గంటల్లో 15అడుగులకు చేరింది. దీంతో అవన్నీ నీటిపాలయ్యాయి. దీంతో ఈ సారి 16అడుగుల నీటి మట్టం అంచనాతో మళ్లీ ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలో పోలీసుశాఖ లెక్కల మేరకు 2,200లకు పైగా విగ్రహాలు ఉండగా.. వాటిలో 500 విగ్రహాలు ప్రకాశ్‌నగర్‌కు, 1,500 విగ్రహాలు కాల్వొడ్డు ప్రాంతంలో నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనాలు వేశారు. కాగా ఈ సారి కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మరో రెండు ప్రాంతాలను నిమజ్జనానికి సిద్ధం చేశారు. ధంసలాపురం, పుట్టకోటలో కూడా ఏర్పాట్లు చేశారు. ఈనెల 6న నవరాత్రి గణపయ్య నిమజ్జనానికి కావాల్సిన ఘాట్‌లను ఏర్పాటు చేసి ఎక్స్‌కవేటర్లు, కేఎంసీ, పోలీసు సిబ్బందిని కేటాయించారు.

● నిమజ్జనం సందర్భంగా వాహనాల రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రీ టౌన్, ప్రకాశ్‌నగర్‌తో పాటుగా నగరంలోని ప్రధాన సర్కిల్స్ రహదారులపై పడిన గుంతలను పూడ్చారు. కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన ఇచ్చిన పలు ఆదేశాలతో సోమవారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో 50కు పైగా గుంతలను పూడ్చి ప్యాచ్ వర్క్‌లు చేశారు.

● కేఎంసీ ఆధ్వర్యంలో కాల్వొడ్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన రహదారుల వెంట నిమజ్జనానికి వచ్చే వాహనాలను సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తారు. అత్యవసర సేవలకు ఈ కంట్రోల్ రూమ్ ఉపయోగపడేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

● కాల్వొడ్డులో 250 మంది, ప్రకాశ్‌నగర్‌లో 50 మంది గజ ఈత గాళ్లను మోహరిస్తున్నారు. వారు ఆరోతేదీన ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు, మధ్యాహ్నం 11గంటల నుంచి 11గంటల నుంచి 2గంటల వరకు, 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇలా మూడు షిఫ్టుల్లో విధులు నిర్వర్తిస్తారు. ఒక్కో షిఫ్టులో 50మందితో పాటుగా అదనంగా మరో 100మందిని సిద్ధం చేశారు.



మున్నేరు వద్ద గణేష్ నిమజ్జనం చేస్తున్న యువకులు

● టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డీఈ రామారావు నగరంలోని విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. నిమజ్జన దారిలో విద్యుత్ తీగలను పైకి లాగించారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

పనులు పరిశీలించిన మేయర్, అధికారులు

ఆరోతేదీన జరిగే నిమజ్జన వేడుక కోసం కాల్వొడ్డు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. నిమజ్జనానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని, భక్తులకు సంపూర్ణ రక్షణ ఉండేలా ఘాట్‌లు నాణ్యతగా నిర్మాణం చేయాలని ఇంజనీరింగ్ ఈఈ కృష్ణలాల్, ఇతర విభాగాల అధికారులకు ఆదేశించారు. పోలీసు కమిషనర్ సునీల్‌దత్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య కూడా తనిఖీలు చేసి పలు సూచనలు చేశారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

అభిషేక్ అగస్త్య, కేఎంసీ కమిషనర్

మున్నేరుకు వరద తీవ్రత తగ్గుతూ పెరుగుతూ వస్తోంది. మరో వైపు వర్షాలు పడుతున్నాయి. ఎలాంటి విపత్తులు ఎదురైనా ప్రశాంతంగా గణపయ్య నిమజ్జనం జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులకు ఇబ్బందులు లేకుండా కాలవొడ్డు, ప్రకాశ్‌నగర్, ధంసలాపురం, పుట్టకోటలో ఘాట్‌లను నిర్మించాం. కాల్వొడ్డులో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఉంది.

యూరియా కోసం..

ఉమ్మడి జిల్లాలో పలు సొసైటీల వద్ద రైతులు బారులు - ఆందోళనలకు దిగుతున్న వైనం

ఖమ్మం(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)/ ఇల్లెందు రూరల్ / అశ్వాపురం / దుమ్ముగూడెం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఓ వైపు వర్షాలు పడటం.. పంటలు ఎరువులు వేసే దశకు రావడంతో రైతులు యూరియా కోసం ఎగబడుతున్నారు. సొసైటీలు, ఎరువుల దుకాణాలవద్ద బారులు తీరుతున్నారు. మంగళవారం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పలుచోట్ల ఆందోళనలు జరిగాయి. ఖమ్మం జిల్లా కొణిజర్ల సొసైటీ వద్దకు వచ్చిన రైతులు యూరియా సరఫరా కావడంలేదని ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. ఎందుకు యూరియా సరఫరా చేయడం లేదంటూ మండిపడ్డారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి బాలాజీ రైతుల వద్దకు వచ్చి ప్రతీ రైతుకు ఒక్కో బస్తా ఇస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. తల్లాడ మండలంలో కూడా రైతులు యూరియా కోసం బారులు తీరారు. తల్లాడ, గంగదేవిపాడు సొసైటీలకు యూరియా తక్కువ ఉందని తెలుసుకుని రైతులు మంగళవారం తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. ఒక్కో



ముదిగొండ గ్రామంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

రైతుకు ఒక్కోబస్తా వంతున ఇవ్వాలని భావించినా సాధ్యపడలేదు. 1,095 మంది రైతులు రాగా 445మంది రైతులకు ఒక్కో బస్తా వంతున యూరియా ఉండడంతో రైతులు ఎగబడ్డారు. దీంతో పోలీసు సిబ్బంది వచ్చిన తర్వాత రైతులకు కూపన్లు అందించారు. మొదటి విడతగా 45మంది రైతులకు ఇవ్వాగా మిగిలినవారికి తర్వాత ఇస్తామన్నారు. ఏన్కూరులో కూడా యూరియా కోసం రైతలు ఎగబడ్డారు. ఉదయం 5 గంటల నుంచే ఎగబడ్డారు. బురద రాఘవాపురం, శ్రీరాంగిరి, జన్నారం తదితర గ్రామాల్లో ఎరువుల కోసం రైతులు ఎగబడడంతో పోలీసులు వచ్చి రైతులను క్యూలో ఉంచారు. ఉన్న స్టాకును ఒక్కో బస్తా వంతున పంపిణీ చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్, కొమరారం, నిజాంపేట గ్రామాల్లో ఉన్న యూరియా కోనుగోలు కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే రైతులు యూరియా కట్టల కోసం వేచిచూశారు. స్టాక్ లేకపోయినా రైతులు పంపిణీ కేంద్రాలకు పెద్దఎత్తున తరలిరావడంతో ఏంచేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. తెల్లవారు జామున 3 గంటల నుండే పీఏసీఎస్ పంపిణీ కేంద్రాలకు వచ్చిన రైతులు చెప్పులను క్యూలైన్‌లో పెట్టి కూర్చుంటున్నారు. మంగళవారం ఇల్లెందు మండలం నిజాంపేట, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్‌లో యూరియా బస్తాలు పంపిణీ చేస్తారని తెలియడంతో రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. యూరియా బస్తాల లోడ్ రాకపోవడంతో అధికారులకు ఏమిచేయలో తెలియక ఇబ్బంది పడ్డారు. నిజాంపేటలో యూరియా కోసం వచ్చిన రైతులు, వ్యవసాయశాఖ అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నిజాంపేట యూరియా పంపిణీ కేంద్రానికి వచ్చి వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడారు. రైతులందరికీ యూరియా సరఫరాచేయాలని డిమాండ్ చేశారు. ఇల్లెందు నియోజకవర్గానికి రావల్సిన యూరియా ఇతర నియోజకవర్గాలకు ఎందుకు తరలిస్తున్నారని ఆమె అధికారులను ప్రశ్నించారు. అనంతరం యూరియా కోసంవచ్చిన రైతులందరికీ అధికారులు టోకెన్లు పంపిణీ చేశారు. ఈ క్రమంలో కూడా రైతులు ఒక్కసారిగా రావడంతో తోపులాట జరిగింది. పోలీసులసహకారంతో అధికారులు టోకెన్‌లను పంచినా కొందరికి ఇవ్వక పోవడంతో రైతులు ఆసహనం వ్యక్తం చేస్తూ వెనుదిరిగారు.



నిజాంపేట గ్రామంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

● అశ్వాపురం మండలంలో యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మండల పరిధిలోని నెల్లిపాక, అశ్వాపురం సహకార సంఘాలకు 225 బస్తాల చొప్పున యూరియా దిగుమతి కాగా రెట్టింపు సంఖ్యలో రైతులు గోదాంల వద్దకు చేరుకోవటంతో అధికారులు యూరియా పంపిణీకి తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఆధార్ కార్డు ప్రమాణికంగా అధికారులు కార్డుకు రెండు బస్తాల యూరియా ఇస్తుండటంతో ఒక్కో రైతు ఐదు ఆరు కార్డులు తెచ్చి అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. దీంతో తీసుకున్న రైతులే మళ్లీమళ్లీ తీసుకుంటున్నారని కొందరు రైతులు పేర్కొంటున్నారు. పట్టాదార్ పాస్‌బుక్ ఆధారంగా పంపిణీ చేయాలని మరికొందరు రైతులు డిమాండ్ చేస్తున్నారు. యూరియా ఇబ్బందుల్ని తొలగించాలంటూ మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సొసైటీ సిబ్బందిని కార్యాలయం నుంచి బయటకు తీసుకొచ్చి గేట్లు వేసి ఆందోళన నిర్వహించారు. నాలుగు రోజులుగా యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ ఆరోపించారు. పనులు మానుకొని రైతులు యూరియా కోసం పిచ్చెక్కినట్లు తిరగాల్సి వస్తోందన్నారు. ఏవోకు వినతిపత్రం అందజేశారు.



ఇల్లెందులో చెప్పులు పెట్టి లైన్‌లో ఉన్న రైతులు

గిరిజనులను చైతన్యపరచాలి

కర్మయోగి అభియాన్ శిక్షణ కార్యక్రమంలో భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్



సమావేశంలో ప్రసంగిస్తున్న భద్రాద్రి కలెక్టర్

భద్రాచలం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా సేవ, సంకల్ప, సమర్పణ అనే నినాదంతో వివిధ శాఖల అధికారులు, గిరిజనులను చైతన్యపరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల, బ్లాక్ లెవల్ శిక్షకులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామంలోని గిరిజన యువకులు, మహిళల సహాయంతో గ్రామంలో ఇంటింటికీ, పొలాల గట్ల వెంబడి తిరిగి సమస్యలు తెలుసుకుని వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలన్నారు. గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, లక్షీ ఫుడ్, అటవీ శాఖ, మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్‌వాడీ, పాఠశాల భవనాలు, జీవిత బీమా, సురక్ష బీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి అక్కడే దరఖాస్తులు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు, డీడీ మణెమ్మ, డీడబ్ల్యువో స్వర్ణలత, లెనినా, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు, పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పెంపు

ఖమ్మం ఖానాపురంహవేలి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువు పెంచడం జరిగిందని ఖమ్మం అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ(లోకల్‌బాడీ), ఇంచార్జి జిల్లా విద్యా శాఖాధికారి, ఉమ్మడిజిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ కూరపాటి మంగపతిరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము లేకుండా ఈ నెల 7 వరకు, అపరాధ రుసుముతో 20వ తేదీ వరకు పొడిగించారన్నారు. ఆసక్తి గల అభ్యాసకులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 8008403522 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

నిజాంపై గళమెత్తిన.. దక్కన్ సర్దార్

తొలి ఉక్కుమనిషిగా జమలాపురం కేశవరావుకు పేరు
గాంధీజీ స్ఫూర్తితో పోరాడి
ప్రజల గుండెల్లో నిలిచిన యోధుడు
నేడు జమలాపురం కేశవరావు జయంతి

ఎర్రుపాలెం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ ఇచ్చిన స్ఫూర్తితో చాలామంది పోరాడారు. అలాంటి వారిలో సర్దార్ జమలాపురం కేశవరావు ఒకరు. 1908 సెప్టెబరు 3న నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉండే ఖమ్మం (నాటి వరంగల్‌జిల్లా)లోని ఎర్రుపాలెం గ్రామంలో జమలాపురం వెంకటరామారావు, వెంకటనరసమ్మ దంపతులకు తొలిసంతానంగా జన్మించారు. వీరిది సుసంపన్నమైన జమీందార్ వంశం. ఎర్రుపాలెంలో ప్రాథమిక విద్య అనంతరం హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో ఉన్నతవిద్యను చదివారు. విజయవాడలో జరిగిన సభలో గాంధీజీతో ఏర్పడిన పరిచయంతో స్వాతంత్ర్య పోరాటం వైపు మరింత ఉత్తేజితుడయ్యాడు. 1942లో కాంగ్రెస్ పిలుపుమేరకు క్విట్ ఇండియా ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేయడంలో ప్రముఖపాత్ర పోషించారు. భారతావనికి ఉక్కుమనిషి ఎవరంటే వల్లభాయి పటేల్ పేరు చెబుతారు. అలాంటి యోధుడే దక్కన్ భారత్‌కు సర్దార్‌గా వినతికెక్కిన వీర యోధుడు జమలాపురం కేశవరావు.

అన్నదాతల పక్షాన నిలిచిన వీరుడు..

'పిడికెడన్నం దొరకదాయే.. పిల్లాపాపలు పస్తులాయే..'ఇది ఆనాటి హైదరాబాద్ నిజాం రాజ్యంలోని రైతు కుటుంబాల పరిస్థితి. అనేక మంది తిండి లేక పస్తులుంటున్న రోజులవి. తెలంగాణ అన్నదాతలను నిజాం అధికారులు పీల్చిపిప్పి చేస్తున్న వైనాన్ని ఆయన కళ్లారా చూశారు. అందుకే తెలంగాణ పల్లెల్లో దుష్ట చతుష్టయం దేశముఖ్, మాలీపటేల్, పోలీసు పటేల్, పట్వారీల వ్యవస్థల నుంచి ప్రజలను విముక్తులను చేయడమే ప్రధాన కర్తవ్యంగా కేశవరావు ఉద్యమించారు. ఆయనకు చిన్నప్పటి నుంచి పచ్చని పొలాలన్నా, కాయకష్టం చేసే రైతులన్నా ఎంతో అభిమానం. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో రైతులు కఠిన దారిద్ర్యాన్ని అనుభవించేవారు. భూస్వాముల నుంచి భూమిని కౌలుకు తీసకుని కాయకష్టం చేసేవారు. పంట పండక పోయినా, భూస్వాములకు కౌలు మాత్రం చెల్లించాల్సిందే. అలాంటి పరిస్థితుల్లో కేశవరావు ప్రజలను చైతన్య పరిచి పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు. సర్దార్ జమలాపురం కేశవరావు ఆధ్వర్యంలో 1947 ఆగస్టు 7న మధిరలో స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహం మరువలేనిది. దానికి బాధ్యుడైన కేశవరావుకు ప్రభుత్వం రెండేళ్ల కారాగార శిక్ష విధించింది. యావత్ దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న సందర్భంలో కేశవరావు లాంటి ఉద్యమ నాయకులు నిర్బంధానికి గురికావడం ఒక విషాదం.



జమలాపురం కేశవరావు

1952లో రాజ్యసభకు ఎన్నిక..

నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైన తర్వాత 1952లో కేశవరావు రాజ్యసభకు ఎన్నికయ్యారు. తన కడుపునిండిందా లేదా అన్నది కాకుండా ఎదుటివాడు తిన్నాడా? లేదా అని నిత్యం పరితపించేవారు. అందుకే ఆయన్ను అందరు తెలంగాణ సర్దార్ అని కూడా పిలుచుకుంటారు. ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టారు కూడా. కేశవరావు మూఢాచారాలను, దౌర్జన్యాలను చిన్నతనం నుండే ఎదిరించారు. అధికారం నెరపడం ఇష్టంలేని గ్రామాధికారి పుత్రుడు ఉస్మానియాలో బీఏ చదువుతున్న రోజుల్లో వచ్చిన ప్రజా ఉద్యమంలో పోరాడిన ఆయన 1953 మార్చి 29న కన్నుమూశారు. ఆయన స్ఫూర్తితో ఖమ్మంజిల్లా వ్యాప్తంగా ఇప్పటికీ ఎంతో మంది ఆయన పేరుతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన జన్మస్థలం ఎర్రు పాలెంలో ఆయన మీద ఉన్న అభిమానంతో దండెం సత్యానా రాయణరెడ్డి దంపతులు సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసివారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలోనే ఎర్రుపాలెం మండల ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత చదువు అవకాశం కల్పిస్తున్నారు.

'కాళేశ్వరం' నివేదికపై బీఆర్ఎస్ ఆందోళన



అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఖమ్మం మార్కెట్ , సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏ ర్పాటుతో పాటు సీబీఐ విచారణ ను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయ కులు పెద్దఎత్తున ఆందోళన చే శారు. స్థానిక అంబేద్కర్ సెంట ర్‌లో నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై భైటాయించి ధర్నాచేశారు. సీబీఐ పేరుతో కాంగ్రెస్, బీజేపీలు ప్లాన్ చేస్తున్నారని, పార్టీ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని వాపోయారు. కేసీఆర్‌ను టార్గె ట్ చేస్తే తెలంగాణ వాదులు సహించరని, పెద్దఎత్తున ఆందోళనలు చేస్తా మని హెచ్చరించారు. ఈ సందర్భం గా ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టుచేసి నగరంలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ గుండాల క్రిష్ణ, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బచ్చు విజయ్‌కుమార్, మక్బూల్, దాదె అమృత, రోస్లీనా, తోట గోవిందమ్మ, శీలంశెట్టి రమావీరభ ద్రం, వలరాజు, జ్యోతిరెడ్డి, రుద్రగాని శ్రీదేవి, ఉపేందర్, బుర్రి వెంకట్, పసు మర్తి రామ్మోహన్, తోట ఉమారాణి, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించాలి

ఖమ్మం లీగల్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల అసోసియేషన్ హాల్లో బుధవారం న్యాయవాదుల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి న్యాయవాదుల సమావేశం నిర్వహించనున్నారు. దానికి సంబంధించిన నో ఎలక్షన్స్ - నో జస్టిస్ అనే గోడ పత్రికను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మన్ న్యాయవాద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్ ఆదేశానుసారం మంగళవారం కాంగ్రెస్ లీగల్‌సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కోర్టు ఆవరణలో గోడ పత్రికను ఆవిష్కరించారు. దీని ముఖ్యఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, న్యాయవాదుల రక్షణ చట్టంకు చేయవలసిన ఆవశ్యకత, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం, బార్ అసోసియేషన్ల ఐక్యంగా ఉండాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని కోరుతూ బుధవారం హైకోర్టులో తలపెట్టిన సమావేశంకు ఖమ్మం నుండి అధికసంఖ్యలో న్యాయవాదులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. గ్రామదీపికలకు గాయాలు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఆటో బోల్తాపడగా ఎనిమిది మంది గ్రామదీపికలకు గాయాలైన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. చంద్రుగొండలో బుధవారం సీఎం పర్యటన నేపథ్యంలో అశ్వారావుపేటలో ఐకేపీ అధికారులు నిర్వహించే సమావేశానికి మండలంలోని కొత్తూరు, ఆసుపాక, వినాయకపురం గ్రామాలకు చెందిన గ్రామదీపికలు ఓ ఆటోలో అశ్వారావుపేటకు వస్తున్నారు. ఇదే సమయంలో అశ్వారావుపేట నుంచి వినాయకపురం వైపుకు వస్తున్న ఆటోకు వెనుక భాగంలో ద్విచక్ర వాహనం కట్టి ఉంది. దీంతో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో గ్రామదీపికలు ప్రయాణిస్తున్న ఆటో అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న వారు చెల్లాచెదురుగా పడడంతో గ్రామదీపిక గంగకు పలు చోట్ల గాయాలయ్యాయి. మిగిలిన వారు లక్ష్మీ, సువార్త, సుజాత, జయలక్ష్మి, భావన, కళ్యాణి, వరలక్ష్మిలకు స్వల్పంగా గాయాలు కావడంతో క్షతగాత్రులను అశ్వారావుపేటలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

పచ్చని సంసారంలో బెట్టింగ్ చిచ్చు

అప్పులపాలైన భర్త.. దంపతుల మధ్య కలహాలు
ప్రశ్నించిన భార్యను హత్య చేసిన వైనం
బూర్గంపాడులో సంఘటన

బూర్గంపాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తే, ఆమె పాలిట కాలయముడయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగులతో అప్పుల పాలవడంతో పాటు, రోజువారీ ఖర్చులు భరించలేక పరిస్థితులు మరింత కష్టంగా మారాయి. ఈ క్రమంలో కుటుంబంలో కలహాలు రావడంతో.. అతను క్షనికావేశంతో భార్యను గొంతు నులిమి చంపేశాడు. ఈ విషాద ఘటన బూర్గంపాడులో సోమవారం రాత్రి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బూర్గంపాడుకు చెందిన ఎస్కే షంషీర్‌పాషా అలియాస్ చోటే బాబా ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు. పాషా కొన్ని ఏళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన మహిముదా(32)ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. అతను అత్యాసకు పోయి బెట్టింగులకు అలవాటుపడి ఆర్థికంగా నష్టపోయాడు. జీవనోపాధి అయిన ఆటోను కూడా అమ్మడమే కాక, అప్పులు ఇచ్చిన వారు తరచుగా ఇంటికి వస్తుండడంతో భార్యభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో గత కొంతకాలం నుంచి ఏ పని చేయకుండా ఇంటి దగ్గరే ఉంటూ వృథాగా ఖర్చు చేస్తుండడంతో భార్య మందలించింది. దీంతో ఇరువురు మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో భార్యపై కోపంతో సోమవారం అర్ధరాత్రి సమయంలో భార్య గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం పోలీస్టేషన్‌లో లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఘటనా స్థలాన్ని పాల్వంచ సీఐ సతీష్, ఎస్ఐ ప్రసాద్ సందర్శించి వివరాలను సేకరించారు. మృతురాలి తల్లి షేక్ సలీమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పాల్వంచ సీఐ సతీష్ తెలిపారు.



మహిముదా మృతదేహం

ప్రేమ వివాహం.. విషాదాంతం!

ఎస్‌కె షంషీర్‌పాషా అలియాస్ చోటే బాబా, మహిముదా(32) ఇరువురు ప్రేమించుకున్నారు. పెద్దలను ఎదురించి ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు సంతానం. హాయిగా జీవించాలనుకున్న వారి జీవితంలో పాషా అన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడడంతో గొడవలు మొదలయ్యాయి. ఈ గొడవల మధ్య భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. ఇదిలా ఉండగా వీరి కుమార్తె చిన్నతనంలోనే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా 10 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. తల్లి మృతి చెందడం.. తండ్రి జైలు పాలు కావడంతో కుమారుడు అనాథ అయ్యాడు. అత్యాశకు పోయి అన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడిన వారి జీవితంలో క్షణికావేశం విషాదాన్ని మిగిల్చింది.

డీజే వ్యాన్ డ్రైవర్‌పై సీఐ పిడిగుద్దులు!

సోషల్ మీడియాలో వీడియో వైరల్
అశ్వారావుపేటలో వినాయక నిమజ్జనంలో రగడ

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేటలో సోమవారం రాత్రి వినాయక నిమజ్జనంలో రగడ చోటుచేసుకుంది. నిమజ్జన సమయంలో సీఐ నాగరాజు డీజే వ్యాన్ డ్రైవర్‌పై చేయి చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో అనేక గ్రూపుల్లో చక్కర్లు కొడుతుండటంతో చర్చగా మారింది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెంలో దళితులు ఏర్పాటు చేసిన వినాయకుడిని సోమవారం రాత్రి నిమజ్జనం చేశారు. పోలీసుల సూచనల మేరకు పోలీస్‌స్టేషన్ ఎదుట డీజేను ఆపి బస్టాండ్ సెంటర్ వద్ద తిరిగి ఆన్ చేశారు. అక్కడే బాణసంచా కాల్చారు. ఆ ప్రదేశంలో ఉన్న మరో మండపం వద్ద పూజల కోసం పెద్ద ఎత్తున మహిళలు వచ్చారు. ఆ ప్రదేశంలో యువకులు పెద్ద సౌండ్స్‌తో పాటలు పెట్టి నృత్యాలు, టపాసులు పేలుస్తుండటంతో ఎస్ఐ రామ్మూర్తి అక్కడకు వచ్చి ముందుకు వెళ్ళాలని యువకులను హెచ్చరించారు. ఈ సమయంలో యువకులకు, ఎస్ఐకు మధ్య వాగ్వివాదం పెరిగింది. ఎస్ఐ రామ్మూర్తి కాలుతో తన్నారని, తమకు సారీ చెప్పాలంటూ ఆ యువకులు డిమాండ్ చేశారు. తాను ఎవరినీ ఏమీ అనలేదని అలాంటపుడు సారీ ఎందుకు చెప్పాలంటూ ఆయన అక్కడ నుంచి వెళ్లిపోయారు. అనంతరం విషయం తెలుసుకున్న సీఐ నాగరాజు అక్కడకు చేరుకుని ఎస్ఐని సారీ చెప్పమన్నారంటా ఎవరూ అంటూ ప్రశ్నించారు. ఇదే సమయంలో డీజే నడుస్తుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ డీజే వాహన డ్రైవర్‌పై సీఐ పిడి గుద్దులు గుద్దారంటూ ఓ వీడియో వైరల్‌గా మారింది. దీంతో యువకులు నిరసన తెలపగా పోలీసులు, యువకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ ఘటనపై సీఐ నాగరాజును వివరణ కోరగా అందుబాటులో లేరు.

'ఏకలవ్య'లో విద్యార్థుల మధ్య ఘర్షణ

పదో తరగతి విద్యార్థులను ఇళ్లకు పంపిన ప్రిన్సిపాల్



ఏకలవ్య కళాశాల

కారేపల్లి సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రేలకాయల పల్లి లోని ఏకలవ్య కళాశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. మూడు రోజుల కిందట జరిగిన ఘర్షణ విషయం ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొన్ని రోజుల నుంచి ఇంటర్ విద్యార్థులు కొందరు పదవ తరగతి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారని, ఈ విషయంపై విద్యార్థుల మధ్య ఘర్షణలు జరుగుతన్నట్లు సమాచారం. గతంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సర్ధిచెప్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. ఈ కళాశాలలోకి బయట నుంచి మద్యం సీసాలు, గుట్కప్యాకెట్లు సైతం లోనికి వస్తున్నాయని, ఒకరు ఇద్దరు విద్యార్థులు వారం రోజుల క్రితం మద్యం సేవించి, పదవ తరగతి విద్యార్థులపై దాడికి యత్నించారు. అయితే మూడు రోజల క్రితం కూడా విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో ప్రిన్సిపాల్ జోక్యం చేసుకుని విద్యార్థులను మందలించారు. అయినా కళాశాలలో కొందరు విద్యార్థినుల విషయంలో అసభ్యకరంగా మాట్లాడుతూ, ర్యాగింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాఠశాల నుంచి మొత్తం 21మంది విద్యార్థులను ఇళ్లకు పంపారు. ఈ వివాదం నేపథ్యంలో ఆర్‌సీవో అరుణకుమారి పాఠశాలను సందర్శించి విచారణ చేశారు. ఈ క్రమంలో ఆమె ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. వార్డెన్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు, ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సి ఉండగా.. వేరే రాష్ట్రానికి చెందిన వారు కావడంతో వారికి తెలుగు సరిగా మాట్లాడటం రావడం లేదని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పేర్కొన్నారు.

6న ప్రభుత్వ ఉద్యోగుల క్రీడా ఎంపికలు

ఖమ్మం స్పోర్ట్స్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపికలు ఈనెల 6న ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులకు అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, క్రికెట్, చెస్, క్యారమ్స్, హాకీ, ఫుట్‌బాల్, కబడ్డీ, లాన్ టెన్నీస్, షటిల్ బ్యాడ్మింటన్, పవర్‌లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్‌టెన్నీస్, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, బెస్ట్‌ఫిజిక్, ఖో-ఖో, యోగా విభాగాలలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన వారిని ఈనెల 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఎంపికకు పంపుతా మని తెలిపారు. రాష్ట్రస్థాయి ఎంపికల్లో ఎంపికైనవారు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల ఉద్యోగులు తమ ఉన్నతాధికారుల అనుమతితో ఈనెల 4వ తేదీ సాయంత్రం 5 గంటల కల్లా తమ దరఖాస్తులను స్టేడియంలోని క్రీడల కార్యాలయంలో అందజేయాలని కోరారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగంలో ఒక అతిథి అధ్యాపక పోస్టునకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జాన్‌మిల్టన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు ఉన్న వారు అర్హులని, ఎస్సీ ఎస్టీ వారికి పీజీలో 50 శాతం మార్కులు ఉంటే చాలని, పీహెచ్‌డీ, నీట్, సెట్, బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 6న ఉదయం 10 గంటలకు కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

పిచ్చి కుక్క కరిచి ఆరుగురికి గాయాలు

ఆళ్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఆళ్లపల్లి మండలంలో ఆరుగురిని వేరువేరు ప్రాంతాల్లో పిచ్చి కుక్కలు కరిచి గాయపర్చి న సంఘన మంగళవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని అనంతోగు గ్రామానికి చెందిన రవితేజ, జనార్ధన్, స్వామి, శర్వానంద్, సాయి కిరణ్‌తో పాటు తీగలంచ గ్రామానికి చెందిన సురేష్‌లను మంగళవారం ఆయా గ్రామాల్లో పిచ్చి కుక్కలు కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. దాంతో బాధితులను స్థానికులు ఆళ్లపల్లి పీహెచ్‌సీ తరలించగా వైద్యులు వారికి చికిత్స అందించారు. తీగలంచ గ్రామానికి చెందిన సురేష్ తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం కొత్తగూడెం తరలించారు.

విద్యుదాఘాతంతో మూడు గేదెల మృతి

ఆళ్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి చెందిన సంఘటన ఆళ్లపల్లి మండలంలో మంగళవారం జరిగింది. మండల పరిధిలోని తీర్లాపురం గ్రామానికి చెందిన ఊకె శ్రీనివాస్ అనే రైతుకు చెందిన ఒక గేదె, ఒక దూడ, పూణేం గౌతం అనే రైతుకు చెందిన ఒక గేదె మంగళవారం ఉదయం గ్రామ శివారులో మేతకు వెళ్లగా, పొలాలకు ఏర్పాటు చేసిన విద్యుత్‌వైరు తెగిపడి ఉండటంతో దాని సమీపంలోకి వెళ్లిన మూడు గేదెలకు విద్యుత్‌షాక్ తగిలి మృత్యువాత పడ్డాయి. సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు సరఫరా నిలిపివేయగా, పశువైద్యాధికారులు మృతి చెందిన గేదెలకు పొలంలోనే పంచనామ నిర్వహించారు. ఈ సందర్భంగా మృతి చెందిన గేదెలకు విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.



కంప్యూటర్ సైన్స్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంరూరల్, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీకళాశాలలో కంప్యూటర్ సైన్స్ బోధనకు పార్ట్‌టైం ప్రాతిపదికన లెక్చరర్‌గా పనిచేయుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.సునీత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55శాతం మార్కులు ఉండాలని, పీహెచ్‌డీ, నెట్, స్లెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు ఈనెల 6లోగా కోదాడ క్రాస్‌రోడ్ సమీపంలోని డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో అందజేయాలనాన్నారు. డెమో ఇంటర్వ్యూ ద్వారా ఉద్యోగ నియామకం ఉంటుందన్నారు.

తీరనున్న యూరియా కొరత

- పాలేరు నియోజకవర్గానికి 267.3 మెట్రిక్ టన్నుల ఎరువు
- 54 సెంటర్ల ద్వారా నేటినుంచి పంపిణీ


బారుగూడెం మార్క్‌ఫెడ్ గోదాం నుంచి యూరియా తరలిస్తున్న దృశ్యం

కూసుమంచి, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): పాలేరు నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరత కొంతతీరనుంది. 267.3 మెట్రిక్ టన్నుల యూరియాను అధికారులు కేటాంచారు. ఈమేరకు నాలుగు మండలాల్లోని 54సొసైటీ సెంటర్లు, కొత్తగా ఏర్పాటుచేసిన సబ్‌సెంటర్ల ద్వారా పంపిణీ చేయనున్నారు. ఈమేరకు ఇప్పటికే ఆయా గ్రామాల గోడౌన్‌లకు యూరియా తరలించినట్లు అధికారులు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారంటూ గతనెల 25న యూరియా కొరత రైతుల వ్యథ అంటూ 'ఆంధ్రజ్యోతి' పత్రికలో కథనం ప్రచురితమవటం తెలిసిందే. దీంతో ఇటీవల కూసుమంచి మండల పర్యటకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పలువురు నాయకులు కూడా సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి.. కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాటు వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షించారు. పంటల సాగు ఎంత అవుతుంది? ఎంత యూరియా అవసరం ఉంటుంది? తదితర అంశాలతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలపై సమీక్షించారు. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి సొసైటీ సెంటర్లు, కొత్తగా ఏర్పాటుచేసిన సబ్‌సెంటర్ల ద్వారా యూరియా పంపిణీ చేయనున్నారు. మొత్తం మీద 54 సెంటర్లు ఉండగా, ఒక్కో సెంటర్‌కు 84.15 మెట్రిక్ టన్నులు కేటాయించారు.

పట్టాబుక్, ఆధార్ జీరాక్స్‌లు ఉంటేనే యూరియా: ఏడీఏ

రైతులు యూరియా కోసం పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ జీరాక్స్‌లు వెంట తెచ్చుకోవాని ఏడీఏ రమేష్ తెలిపారు. భూమి ఉన్న రైతులు వస్తే ఈపాస్ మిషన్లో వేలిముద్ర ద్వారా యూరియా ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు రాలేని పక్షంలో కుటుంబసభ్యులు వచ్చినట్లయితే మొబైల్‌కి వచ్చే ఓటీపీని వెంటనే చెప్పేవిధంగా చూసుకోవాలని సూచించారు. రైతులకు కచ్చితంగా సూచించబడిన సెంటర్ల వద్దే యూరియా తీసుకోవాలని చెప్పారు. వేరేసెంటర్లకు వెళితే యూరియా ఇవ్వరని చెప్పారు.

ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి కావాలి

- అధికారులు లబ్ధిదారులకు పూర్తిగా సహకరించాలి
- రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్


ఆరెంపులలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న గౌతమ్

ఖమ్మంరూరల్, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రహౌజింగ్ ఎండీ వీపీ.గౌతమ్ అన్నారు. ఖమ్మంరూరల్ మండలం, ఆరెంపుల గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ఆరెంపులంలో ఇళ్లు పూర్తయి. విజయకుమారి, నగేష్, మమత, రాజ్యంతో మాట్లాడారు. నిర్మాణాల్లో ఇబ్బందులు తెలుసుకున్నారు. ఎన్నివిడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసున్నారు. ఎవ్వరికి ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. మీ ఖాతాలో జమ మొత్తం ఇంటినిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్‌ఎఫ్టీలో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుందని రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇళ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరికంటే ఎక్కువ మందిని గ్రూప్‌గా ఏర్పాటు చేసి ఇటుక, సిమెంట్, ఐరన్ తదితర నిర్మాణ సామగ్రిబల్క్‌గా తక్కువ రేట్‌లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో శ్రీదేవి, ఆర్ఐ ప్రసాద్, మాజీ సర్పంచ్ బండి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

జిల్లా వైద్యాధికారి కళావతిబాయి

రఘునాథపాలెం, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగ్గైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి కళావతిబాయిసూచించారు. మంగళవారం మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రికార్డులను పరిశీలించారు. హాజరుకాని వారి కారణాలను తెలుసుకున్నారు. ఈసంజీవని, ఓపీసేవలు, సీజనల్ వ్యాధులపై అందుతున్న సేవల్ని తెలుసుకున్నారు. అనంతరం ఖానాపురం వైద్యకేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా ప్రోగ్రా మ్ ఆఫీసర్లు బిందు, దుర్గా వెంట ఉన్నారు.



గణేష్ మండపాలకు జీపీఎస్ ట్రాకింగ్

- ఆన్‌లైన్ ద్వారా పోలీసులకు సమాచారం
- నిమజ్జనానికి ట్రాఫిక్ ఆంక్షలు


అధికారులతో మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్


రాజీవ్ గృహకల్పలో..

ఖమ్మంక్రైం,సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రుల సందర్భంగా జిల్లాలోని అన్ని గణేష్ మండపాలకు పోలీసులు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎక్కడ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు అన్న దానిపై పోలీసులు వెబ్‌సైట్‌లో ముందుగా రిజిస్టర్ చేసుకున్న దాని ప్రకారంగా ఈజీపీఎస్ ట్రాకింగ్ నమోదు అయి ఉంటాయి. నవరాత్రుల సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసినప్పటి నుంచి సంబంధిత పోలీసు స్టేషన్ల సిబ్బంది నేరుగా గణేష్ మండపాల వద్దకు వెళ్లి జీపీఎస్ ద్వారా మండపాన్ని సిస్టంలో నమోదు చేస్తారు. ఆతర్వాత విగ్రహాలు ఎక్కడ నిమజ్జనం చేయాలి, అన్నదానిపై రూట్‌మ్యాప్‌ను పోలీసులు సిద్ధం చేస్తున్నారు. కొంతమంది ముందుగా నిమజ్జనాలు చేస్తున్న నేపథ్యంలో ఆ విగ్రహాల వివరాలు సైతం మునిసిపల్ సిబ్బందితోపాటు పోలీసు సిబ్బంది కూడా నమోదు చేసుకుంటున్నారు.

నిమజ్జనపాయింట్ల వద్ద పోలీసుల బందోబస్తు

జిల్లాలో గణేష్ విగ్రహాల నిమజ్జన జరిగే ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలుచోట్ల చేశారు. 9వరోజు అనంతరం జరగనున్న నిమజ్జనాలకు ప్రత్యేక బెటాలియన్‌తో పాటు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. ఈఏడాదీ సుమారు 800 మంది అధికారులతోపాటు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సుమారు 500మంది సిబ్బంది హైదరాబాదులో జరుగుతున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా విధులకు వెళ్లారు. మొదట వెళ్లిన 500 మంది తిరిగి రాగా మరో 400మంది సిబ్బంది నేడు హైదరాబాదుకు విధుల్లో పాల్గొనేందుకు వెళ్లనున్నారు.

కాల్వొడ్డులో ఘాట్ పరిశీలించిన సీపీ

ఖమ్మంక్రైం: నగరంలోని కాల్వొడ్డు మున్నేరు వద్దజరిగే నిమజ్జన ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, మేయర్ నీరజ,స్తంభాద్రి ఉత్సవ కమిటీ తోకలిసి పోలీసు కమిషనర్ సునిల్‌దత్ మంగళవారం పరిశీలించారు. మున్నేరు వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకుని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్‌లైట్లు, మార్గాలు, బారికేడింగ్, తదితర అంశాలపై చర్చించారు. సీసీకెమెరాలను కంట్రోల్‌రూంకు అనుసంధానం అయ్యేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్, ఏఎంసీ అనిల్, డీఈఈ శ్రీనివాసరావు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లాహోటి పాల్గొన్నారు.





'ఆంధ్రజ్యోతి' కార్యాలయంలో పూజలో పాల్గొన్న దంపతులు, జయనగర్‌లో హనుమాన్ చాలీసా, ఏలువారిగూడెంలో.., జీళ్లచెరువులో 108 రకాల నైవేద్యాలతో పూజ

మహిళలు సొంతంగా ఎదగాలి

- మేయర్ నీరజ, కమిషనర్ అగస్త్య
- మహిళా శక్తి యూనిట్ల పరిశీలన


వీరబాబుతో మాట్లాడుతున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంకార్పొరేషన్, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): మహిళాశక్తి యూనిట్లు సద్వినియోగం చేసుకొని మహిళలు సొంతంగా ఎదగాలని మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య సూచించారు. మంగళవారం కేఎంసీ కార్యాలయంలోని మహిళాశక్తి క్యాంటీన్, జీరాక్స్ కేంద్రాలను వారు పరిశీలించారు. మహిళాశక్తి క్యాంటీన్‌లో మేయర్ టీతాగి వారితో ముచ్చటించారు. క్యాంటీన్ నిర్వాహణపై ఆరా తీశారు. మహిళాశక్తి జీరాక్స్ కేంద్రాన్ని కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. జీరాక్స్ కేంద్రం నిర్వాహకులు దివ్యాంగుడు వీరబాబుతో కమిషనర్ కరచలనం చేసి మాట్లాడారు. జీరాక్స్‌సెంటర్ నిర్వాహణ, ఇంకా ఏమి సౌకర్యాలు కావాలని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాప్‌టాప్ ఉంటే కలర్ జీరాక్స్‌లు తీసి ఇవ్వటానికి అవకాశం ఉంటుందని వీరబాబు కమిషనర్‌కు విన్నవించారు. స్పందించిన కమిషనర్ త్వరలో ల్యాప్‌టాప్‌ను అందించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. టీఎంసీ గుడిపూడీ సుజాతరాణి వెంటున్నారు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు


కేక్‌కట్ చేస్తున్న మున్నూరుకాపు సంక్షేమ సంఘం నాయకులు

ఖమ్మంచర్చికాంపౌండ్, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఆర్‌జేసీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్ధన్ కేక్‌కట్ చేశారు.

నేలకొండపల్లి: పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం నేలకొండపల్లిలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. పీఏ స్వార్ సెంటర్లో కేక్‌ను కట్ చేసారు. టపాసులు కాల్చారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాగం కల్యాణ్, నరేష్, బాలు, ఉదయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికల పర్వం


కాంగ్రెస్‌లో చేరుతున్న కార్యకర్తలు

నేలకొండపల్లి, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాయగూడెంలో బీఆర్‌ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతున్నది. బీఆర్‌ఎస్ క్రమేపీ క్యాడర్‌ను కోల్పోతూ తీవ్రంగా బలహీనపడుతున్నది. వారం రోజులుగా దాదాపుగా 60 కుటుంబాలు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరాయి. సోమవారం సాయంత్రం 40 కుటుంబాలు స్థానిక కాంగ్రెస్ నాయకుడు నంబూరి రామారావు ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, జిల్లా నాయకుడు కొడాలి గోవిందరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిని ఆదుకుంటామని, సముచిత స్థానం కల్పిస్తామని దయాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

కల్లూరు,సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని హనుమతండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయానికి తమ వంతుగా స్థానిక మాజీ సర్పంచు, కాంగ్రెస్ నాయకుడు ధరావత్ మోహన్‌నాయక్ ఆలయ కమిటీ వారికి రూ.1,00116 లక్షలు విరాళంగా మంగళవారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు గాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కూడ ముందుకు రావటం పట్ల ఆలయ కమిటీ ఛైర్మన్ ధరవత్ రాందాసునాయక్, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పై విధంగా ఆలయ నిర్మిణాకి రూ.1,00116 లక్షల అందజేసిన మోహన్‌నాయక్‌కు వారు అభినందనలు తెలిపారు.

మ్యాన్‌హోల్‌లో పడిన బాలుడు: తీవ్రగాయాలు

సత్తుపల్లిరూరల్,సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌పై నిర్లక్ష్యంగా వదిలేసిన మ్యాన్ హోల్‌లో ఓబాలుడు పడడంతో తీవ్రగాయాలైన సంఘటన సత్తుపల్లిలో జరిగింది. జలగం నగర్‌కు చెందిన వెలగల రామకృష్ణ కుమారుడు సాయిఆదర్శ్ ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. సోమవారం రాత్రి స్టడీస్ అనంతరం సైకిల్‌పై ఇంటికి వెళ్తున్నాడు. అటవీ శాఖ, కార్పోరేషన్ కార్యాలయాల సమీపంలో ఫుట్‌పాత్‌పై మ్యాన్‌హోల్‌పై సిమెంట్ బిళ్లలు డ్రెయినేజీలో పడిపోగా చీకటిలో గమనించని ఆదర్శ్ ప్రమాదవశాత్తూ కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందజేశారు.

పైన పటారం.. లోన లొటారం!

(5వ పేజీ తరువాయి)

మొత్తం కురుస్తూనే ఉంది. అయితే స్లాబ్ ఎలా ఉంటే అలాగే ప్యాక్ వేయడంతో ఎక్కడి నీళ్లు అక్కడే ఆగుతున్నాయని ఫలితంగానే మళ్లీ లీకులు ఏర్పడుతున్నాయంటూ ఆరోపిస్తున్నారు.వాస్తవానికి ఇంజనీరింగ్ అధికారులు ఆస్లాబ్‌పై ఉన్న గుంతలు.. గుంతలుగా ప్రాంతాన్ని సరిచేసి స్లాబ్‌పై పడే నీళ్లన్నీ స్లోపుల ద్వారా బయటికి వెళ్లే లా చేస్తే ప్రయోజనం ఉండేదని భావిస్తున్నారు. కానీ ఇక్కడ ఎక్కడి గుంతలు అక్కడే ఉంచేసి ప్యాక్ వేయడంతో ప్రయోజనం లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆస్పత్రిలో రెండో అంతస్థు మొత్తం లీకుల మయంగా మారింది. ఆస్పత్రికి వెళ్లే మెట్ల మార్గం మొత్తం వర్షం పడిందంటే నీళ్లు చుక్కలు చుక్కలుగా కారుతూ ఆ ప్రాంతం మొత్తాన్ని తడిపేస్తుందని ఆరోపిస్తున్నారు. అధికారులు తీరుతో రూ.26లక్షలు వర్షార్పణంగా మారింది. టీఎస్ ఎంఎస్ఐడీసీ అధికారులు ఏ పని చేయాలన్నా అధికంగా ఎస్టిమేట్లు వేసి.. పనులను నాసిరకంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవలే కలెక్టర్ కూడా మీరు రూ.20వేల పనికి రూ3లక్షల ప్రతిపాదనలు తయారు చేశారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇప్పటికైనా స్లాబ్ ట్రీట్మెంట్ పనులను మళ్లీ చేపట్టి భవనాన్ని కురవకుండా చేయాలని కోరుతున్నారు.

'ఇందిరమ్మ' బిల్లులు.. ఇతరుల ఖాతాల్లోకి!

(5వ పేజీ తరువాయి)

వెళ్లి వారి ఖాతా సరి చూసుకోగా ఖతాలో డబ్బు జమ కాలేదు. దీంతో కంగారు పడిన లబ్ధిదారులు అధికారులను ఆశ్రయిస్తున్నారు. తాము ఇచ్చిన బ్యాంకు ఖాతాలో కాకుండా వేరే వారి ఖాతాల్లో డబ్బు జమయినట్టు తెలుసుకున్న పలువురు లబ్ధిదారులు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు. నగదు తమ ఖాతాలో జమయితేనే ఇళ్ల నిర్మాణం కొనసాగించగలమని వేడుకుంటున్నారు. దీనికి సంబంధించి ఎక్కడ తప్పిదం జరిగిందనే విషయంపై మునిసిపల్ సిబ్బంది ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్ నరసింహను సంప్రదించగా ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతాల్లోనే బిల్లులు జమ కావాల్సి ఉందన్నారు. లబ్ధిదారులు ఇచ్చిన ఖాతా నెంబర్లు, ఆన్‌లైన్ చేసిన నెంబర్లు సరిపోయాయని, మునిసిపాలిటీలో వివరాలు సరిగ్గానే ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్లి సాధ్యమైనంత త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు. ఇప్పటివరకూ ముగ్గురు లబ్ధిదారులకు సంబంధించి మాత్రమే ఈ సమస్య తమ దృష్టికి వచ్చినట్టు చెప్పారు. త్వరలో పరిష్కరిస్తామన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఖమ్మంక్రైం,సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఖమ్మం హర్కారభావి సెంటర్ వద్ద ఉన్న ఓ గణేష్ మండపం వద్ద త్రీటౌన్ పోలీసులు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో జాగ్రత్తలపై స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ మోహన్‌బాబు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై కుట్రలను సహించం

కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికపై బీఆర్‌ఎస్ శ్రేణుల ఆగ్రహం

నెట్‌వర్క్: కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి పేరుతో ఉద్యమ నేత కేసీఆర్‌పై కుట్రలు చేస్తే సహించమని బీఆర్‌ఎస్ నాయకులు హెచ్చరించారు. అవినీతి పేరుతో కేసీఆర్, హరీష్‌రావులను ఇరుకున పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం జిల్లావ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు.


నేలకొండపల్లిలో బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా


రఘునాథపాలెంలో..


నాయుడుపేటలో..


కూసుమంచిలో..


కామేపల్లిలో..

అంగన్‌వాడీ కేంద్రానికి మట్టి తోలించాలి

పెనుబల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లి బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం వర్షాలకు నీటితో నిండిపోయిందని, కేంద్రం ఆవరణంలో మట్టి తోలించాలని తహసీల్దార్ ఎస్వీ.నారాయణమూర్తికి బీఆర్ఎస్ నాయకుడు కోటగిరి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఒక వినతిపత్రం అందజేశారు. ముందుగా కాలనీ మహిళలు రెవెన్యూ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు.



వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

ఉప రాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. అదేవిధంగా సచివాలయంలో రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరుపై మంత్రితో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

నానో యూరియా వాడాలి

ఏన్కూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నానోయూరియాను వాడుకోవాలని వైరా ఏడీఏ కరుణశ్రీ అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మారావుపేట, ఏన్కూరు,నూకాలంపాడు గ్రామాల్లోని ఎరువుల గోడౌన్లను, దుకాణాలను తనిఖీచేశారు. రికార్డులనుపరిశీలించారుఏ ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను తగిన మోతాదులోనే వాడుకోవాలని తెలిపారు ప్రస్తుతం మండలంలో యూరియా కొరతలేదని తెలిపారు.

యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాత

» సొసైటీల వద్ద బారులు

కొణిజర్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వర్షాలు వచ్చి సీజన్ పోతున్న తమకు యూరియా అందడంలేదని ఆగ్రహించిన రైతులు మంగళవారం కొణిజర్ల సొసైటీ వద్దకు వచ్చి అక్కడ నుంచి మెయిన్‌రోడ్డుపై ఎక్కి ఆందోళనకు దిగారు. అవసరం ఉన్నాగాని ఎందుకు యూరియా సరఫరా చేయడం లేదని రైతులు ఆగ్రహించారు విషయం తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి బాలాజీ రైతుల వద్దకు వచ్చారు రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో ఏవో మాట్లాడుతూ.. ప్రస్తుతం 30టన్నుల యూరియా వచ్చిందని, సొసైటీ వద్దకు వచ్చిన ప్రతి రైతుకు ఒక్కో బస్తా ఇస్తామని హామి ఇచ్చారు.

తల్లాడ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు నిత్యం నానా ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం మండలంలోని తల్లాడ, గంగదేవిపాడు సొసైటీలకు 445బస్తాల వంతున మొత్తం 890 బస్తాల యూరియా వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న రైతులు మంగళవారం తెల్లవారుజామున ఐదుగంటల నుంచే సొసైటీ కార్యాలయానికి వచ్చారు. కేవలం 445మంది రైతులకు కూపన్లు ఇచ్చి వారికి మాత్రమే పంపిణీచేయాలని వ్యవసాయశాఖ, సొసైటీ సిబ్బంది భావించారు. ఈమేరకు 445మంది రైతులుక కూపన్లు పంపిణీచేయగా మిగలిన రైతులు ఎగబడ్డారు. ఈదశలో ఎస్ఐ ఎన్.వెంకటకృష్ణ పోలీసు సిబ్బందితో అక్కడకు చేరుకని రైతులందరి కికూపన్లు పంపిణీ చేశారు. కూపన్లు ఇచ్చిన రైతులకు ఒక్కో రైతుకు ఒకబస్తా వంతున పంపిణీ చేశారు. మిగిలిన 650మందికి రెండురోజుల్లో విడతలవారీగా పంపిణీచేయాలని అధికారులు నిర్ణయించారు. ఈకార్యక్రమంను ఏవో తాజుద్దీన్ పర్యవేక్షించారు.

వేంసూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వేంసూరు మండలంలో ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభం నుంచి రైతులను యూరియ కొరత వేధిస్తోంది. 20రోజులకోసారి యూరియా దిగుమతి అవుతుండడంతో రైతులను ఊరించి ఊసూరుమన్పిస్తుంది. మంగళవారం వేంసూరు మండలం కేజీమల్లెల సొసైటీకి 890బస్తాల యూరియాను సరఫరా చేశారు. మిగిలిన కట్టలను రేపు పంపిణీ చేస్తామని తెలిపారు.

ఏన్కూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. వారంరోజుల తర్వాత యూరియా రావడంతో సోమవారం ఉదయం 5గంటల నుంచే రైతులు బారులు తీరారు. మండలంలోని పలు గ్రామాల రైతులు సొసైటీ కార్యాలయాల వద్దకు పెద్ద ఎత్తున వచ్చారు. పోలీసుల సహాయంత ఏవో నరసింహారావు ఏఈవోలు కూపన్లను అందించారు.

ముదిగొండ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు నానా కష్టాలు పడుతూ సొసైటీల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు బారులు తీరుతున్నారు. అరకొరగా వచ్చే యూరియా కట్టల కోసం తమ వ్యవసాయ పనులను వదులుకుని సొసైటీల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.

బోనకల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల రైతులు యూరియా కోసం మంగళవారం సొసైటీ కార్యాలయానికి వచ్చారు. బ్రాహ్మణపల్లి గ్రామ రైతులకు ఎక్కువ ప్రాధన్యత ఇచ్చి తమకు యూరియాను తక్కువగా ఇస్తున్నారని రాపల్లి రైతులు ఆరోపించారు. అందరికి సరిపడ ఎరువులు అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



కొణిజర్లలో రోడ్డుపై ఆందోళన చేస్తున్న రైతులు



ఏన్కూరులో బారులు తీరిన రైతులు



కేజీమల్లెల సొసైటీ వద్దకు భారీగా చేరుకున్న రైతులు



తల్లాడలో కూపన్ల కోసం ఎగబడుతున్న రైతులు

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

ఏన్కూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సమాజంలోని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఏన్కూరుకు చెందిన వన ప్రేమికుడు కొంటు సాంబయ్య తెలిపారు. సోమావరం స్థానిక గురకుల విద్యాలయంలో సుమారు 120 బాదం మొక్కలను పాఠశాల సిబ్బందితో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రకృతి సంరక్షణపై అవగాహన కలిగి ఉండి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ వేమురాజు, డిప్యుటవార్డెన్ జమునరాణి, పీఈటీలు వీర, సునిల్, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ మండల యూనియన్ ఎన్నిక

కారేపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్స్ సీఐటీయూ అనుబంధ సంస్థ నూతన కమిటిని మంగళవారం ఆశవర్కర్లు ఎకగ్రీవంగ ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఈ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షరాలుగా వాంకుడోత్ కమల, కార్యదర్శి నందిగామ పద్మ ఎన్నికకాగా 10మందితో కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షురాలుగా కళ్యాణి, స్వాతి, సహాయ కార్యదర్శులుగా ఈశ్వరి, సుజాత, కోశాధికారిగా మేదరి కుమారి ఎన్నికయ్యరు.

ప్రజావాణిలో ఆందోళన.. సమస్యకు పరిష్కారం

బోనకల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైతువేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన మండేపుడి బ్రహ్మం, రాణీ దంపతులు తమ భూ సమస్యను పరిష్కరించాలని ఆందోళన చేశారు. తహసీల్దార్ రమాదేవి హామి మేరకు మంగళవారం బాధిత రైతు పొలాన్ని పీఆర్ ఈఈ మహేష్, డీఈ శ్రీనివాస్, ఏఈ రాంబాబు, ఇరిగేషన్ డీఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, మధిర సీఐ మధులు పరిశీలించారు. పొలంలో ఆగి ఉన్న నీటిని బయటకు పంపించేందుకు గానూ పక్కనే ఉన్న పొలంపల్లి మైనర్ కాలువలోకి నీటిని పంపించే విధంగా తగు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. దింతో తమ సమస్యను పరిష్కరించడంతో రైతు కుటుంబీకులు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ నాయకుల హర్షం

కొణిజర్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీసీ జనాభా ప్రాతిపదికన 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టినందుకుగాను మంగళవారం మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె నారాయణరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రతి మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె నారాయణరావు , కాంగ్రెస్‌జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు, వైరా నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ గోసు మధు, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లి రవి, పోట్లపల్లి శేషగిరిరావు, తాళ్లూరి పెద్దపుల్లయ్య, బీసీసెల్ అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు సురేందర్, మండల నాయకులు నెల్లూరి రమేష్, మస్తాన్, చిరంజీవి, కోటేశ్వరరావు, మోషే, గుర్రం వెంకటేశ్వర్లు, మట్ట చిన్న, ముత్తయ్య, జిల్లా మహేష్, బానోతు కృష్ణ పాల్గొన్నారు.



సీఎం ఫొటోకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తల్లాడ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించినందుకుగాను కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడ రింగ్‌సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోకు పాలాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపాసుధాకర్, బీసీ సెల్ అధ్యక్షుడు రాగవ, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బోనకల్, సెప్టెబరు 2 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో తీర్మానం చేసి అమోదింప చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ మండల నాయకులు తెలిపారు. బోనకల్ సినిమాహాల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం బీసీ బిల్లు అమలు పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు బందం నాగేశ్వరరావు, గాలి దుర్గారావు, నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి సుబ్బారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, బీపీ నాయక్, బండి వెంకటేశ్వర్లు, సైదా నాయక్, మరీదు శ్రీను, కందుల పాపారావు, తోటపల్లి స్వామి, పల్లిపాటి తిరుపతిరావు, తోట చలపతి పాల్నొన్నారు.

బీఆర్ఎస్‌లో క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు సబబే

» పార్టీ యువజన రాష్ట్ర నాయకుడు పట్టభిరామ్



కల్లూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, దీనిని అతిక్రమించిన ఎవరిపై అయినా చర్యలు తప్పవని మాజీ సీఎం కేసీఆర్ రుజువు చేశారని బీఆర్ఎస్ యువజన నాయకు డుపట్టభిరామ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కల్లూరులో మాట్లాడారు.

పెనుబల్లి: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు డ్రామాలు ఆడుతూ బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడాన్ని మంగళవారం పెనుబల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.బీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకట్రావ్, కోటగిరి సుధాకర్‌రావు, చెక్కిలాల లక్ష్మణ్‌రావు, కొప్పుల గోవిందరావు, తావునాయక్, మందడపు అశోక్‌కుమార్, దొడ్డపనేని రవి, లగడపాటి శ్రీనివాసరావు, గోదా చెన్నారావు పాల్గొన్నారు.

ముదిగొండ: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేస్తోందని ఆరోపిస్తూ మంగళవారం ముదిగొండలో అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల వెంకటప్రసాద్, మీగడ శ్రీనివాస్‌యాదవ్, బంకా మల్లయ్య, తోట ధర్మా, గడ్డం వెంకట్, ధనియాకుల వీరస్వామి, సెల్వరాజ్, వీరబాబు, కాజా పాల్గొన్నారు.

వేంసూరు: కేసీఆర్‌పై కుట్రలు సాగనివ్వమని, కాళేశ్వరం ప్రాజెక్టు కాపాడుకుంటామని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మిలాఖత్ అయి డ్రామాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు వెంకటకృష్ణారెడి పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపుమేరకు కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సత్తుపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మోరంపూడి ప్రభాకర్, ఆయూబ్‌పాషా, వల్లభనేని పవన్, నడ్డి ఆనందరావు, కాల్నేని వెంకటేశ్వరరావు, ఎస్‌కే.చాంద్‌పాషా, మేకల నరసింహారావు, అద్దంకి అనిల్, కొప్పుల అప్పారావు, జానకీరామ్ పాల్గొన్నారు.

మధిర రూరల్: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని మాజీ జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, చావా వేణు, వంకాయలపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' బిల్లులు.. ఇతరుల ఖాతాల్లోకి!

(5వ పేజీ తరువాయి)

వెళ్లి వారి ఖాతా సరి చూసుకోగా ఖతాలో డబ్బు జమ కాలేదు. దీంతో కంగారు పడిన లబ్ధిదారులు అధికారులను ఆశ్రయిస్తున్నారు. తాము ఇచ్చిన బ్యాంకు ఖాతాలో కాకుండా వేరే వారి ఖాతాల్లో డబ్బు జమయినట్టు తెలుసుకున్న పలువురు లబ్ధిదారులు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు. నగదు తమ ఖాతాలో జమయితేనే ఇళ్ల నిర్మాణం కొనసాగించగలమని వేడుకుంటున్నారు. దీనికి సంబంధించి ఎక్కడ తప్పిదం జరిగిందనే విషయంపై మునిసిపల్ సిబ్బంది ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్ నరసింహను సంప్రదించగా ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతాల్లోనే బిల్లులు జమ కావాల్సి ఉందన్నారు. లబ్ధిదారులు ఇచ్చిన ఖాతా నెంబర్లు, ఆన్‌లైన్ చేసిన నెంబర్లు సరిపోయాయని, మునిసిపాలిటీలో వివరాలు సరిగ్గానే ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్లి సాధ్యమైనంత త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు. ఇప్పటి వరకూ ముగ్గురు లబ్ధిదారులకు సంబంధించి మాత్రమే ఈ సమస్య తమ దృష్టికి వచ్చినట్టు చెప్పారు.

గుండెపోటుతో విలేకరి మోహన్‌బాబు మృతి

కల్లూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన వేము మోహన్‌బాబు (39) గుండెపోటుతో సోమవారం రాత్రి ఆకస్మాత్తుగా మృతిచెందాడు, ఓ దిన పత్రికలో ఆయన గత నాలుగు సంత్సరాలుగా విలేకరిగా పనిచేస్తున్నాడు. మృతునికి భార్యతో పాటుగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. విలేకరిగా పనిచేస్తూ కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో రాజకీయపార్టీల నాయకుల్లో మంచి గుర్తింపు పొందాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య లింగాలలోని మోహన్‌బాబు నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం తెలిపారు. సండ్రతో పాటుగా మాజీ జడ్పీటీసీలు కట్టా అజయ్‌కుమార్, లక్కినేని రఘు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, నాయకులు దేవరపల్లి భాస్కరరావు, పెడకంటి రామకృష్ణ, మేకల కృష్ణ, కొరకొప్పు ప్రసాద్, సిహెచ్ కిరణ్‌లు కూడా సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంతాపం

విలేకరి మోహన్‌బాబు మృతి పట్ల కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజదేవి, తహసిల్దార్ సాంబశివుడు, నాయబ్‌తహసిల్దార్ బాబ్జీప్రసాద్, ఎస్ఐ హరిత, కాంగ్రెస్ నాయకులు సత్యంబాబు, తక్కెళ్లపాటి దుర్గాప్రసాద్, వెంకటేశ్వరరావు, బాగం ప్రభాకరచౌదరిలు తదితరులు మోహన్ మృతదేహంపై పూలమాలతో నివాళులర్పించారు.

మత్స్య విత్తనోత్పత్తి వేగవంతం

» కలెక్టర్ ఆదేశాలతో మత్స్య విత్తనోత్పత్తి కేంద్రంలో క్లీన్ అండ్ గ్రీన్

వైరా, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాలతో వైరాలోని మత్స్య విత్తనోత్పత్తి కేంద్రంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని మునిసిపాలిటీ సిబ్బంది చేపట్టారు. దాంతో మత్స్య విత్తనోత్పత్తి ప్రక్రియ మరింత వేగవంతం చేశారు. కలెక్టర్ ఆదేశాలతో మునిసిపల్ కమిషనర్ యు.గురులింగం మత్స్య విత్తనోత్పత్తి కేంద్రంలోని పిచ్చిచెట్లను 60శాతానికి పైగా తొలగింపజేశారు. అలాగే సిమెంట్ నర్సరీల లీకేజీలు, కార్యాలయ భవనం ముందు ఫ్లోరింగ్, వైట్‌వాష్ పనులను కూడా చేపడతామని చెప్పారు. ఇదిలా ఉంటే చెత్తా, పిచ్చిచెట్ల తొలగింపుతో కొద్దిరోజుల కిందట చేపట్టిన మత్స్య విత్తనోత్పత్తి ప్రక్రియను మంగళవారం ఆ శాఖ అధికారి జి.శివప్రసాద్ వేగవంతం చేశారు. ప్రభుత్వం విధించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని శివప్రసాద్ తెలిపారు.



చేపలకు హార్మోన్ ఇంజక్షన్ చేస్తున్న మత్స్యశాఖ అధికారి శివప్రసాద్

సీఎం సభను విజయవంతం చేయాలి

ఏన్కూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చంద్రుగొండ మండల బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారభోత్సవం సభలో పాల్గొనే సీఎం రేవంత్‌రెడ్డి భారీసభను విజయవంతం చేయాలని కాంగ్రెస పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్రకుమార్ అన్నారు. సోమవారం ఏన్కూరులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు వెళ్లాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించడం పట్ల సీఎం, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏబ్లాక అధ్యక్షుడువేముల కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

పైన పటారం..లోన లొటారం!

(5వ పేజీ తరువాయి)

మొత్తం కురుస్తూనే ఉంది. అయితే స్లాబ్ ఎలా ఉంటే అలాగే ప్యాక్ వేయడంతో ఎక్కడి నీళ్లు అక్కడే ఆగుతున్నాయని ఫలితంగానే మళ్లీ లీకులు ఏర్పడుతున్నాయంటూ ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఇంజనీరింగ్ అధికారులు ఆ స్లాబ్‌పై ఉన్న గుంతలు.. గుంతలుగా ప్రాంతాన్ని సరిచేసి స్లాబ్‌పై పడే నీళ్లన్నీ స్లోపుల ద్వారా బయటికి వెళ్లే లా చేస్తే ప్రయోజనం ఉండేదని భావిస్తున్నారు. కానీ ఇక్కడ ఎక్కడి గుంతలు అక్కడే ఉంచేసి ప్యాక్ వేయడంతో ప్రయోజనం లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆస్పత్రిలో రెండో అంతస్థు మొత్తం లీకులమయంగా మారింది. ఆస్పత్రికి వెళ్లే మెట్ల మార్గం మొత్తం వర్షం పడిందంటే నీళ్ల చుక్కలు చుక్కలుగా కారుతూ ఆ ప్రాంతం మొత్తాన్ని తడిపేస్తుందని ఆరోపిస్తున్నారు. అధికారులు తీరుతో ప్రజాధనం రూ.26లక్షలు వర్థార్పణంగా మారింది. టీఎస్ఎంఎస్ఐడీసీ అధికారులు ఏ పనిచేయాలన్నా అధికంగా ఎస్టిమేట్లు వేసి.. పనులను నాసిరకంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇటీవలే కలెక్టర్ కూడా మీరు రూ.20వేల పనికి రూ.3లక్షల ప్రతిపాదనలు తయారు చేశారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇప్పటికైనా స్లాబ్ ట్రీట్మెంట్ పనులను మళ్లీ చేపట్టి భవనాన్ని కురవకుండా చేయాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు

వేంసూరు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి గురైన ఒక లారీని ట్రాలీ తీసుకువెళ్తుండగా వేంసూరు జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద అదుపుతప్పి విద్యార్థినిపైకి దూసుకెళ్లిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన ఒక లారీని ట్రాలీ తీసుకువెళ్తుండగా వేంసూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నక్కా జాస్విని పాఠశాల వదిలిపెట్టడంతో ఇంటికి వెళ్తుండగా ప్రమాదవశాత్తూ లారీ అదుపు తప్పి ఆ విద్యార్థిని అలాగే రెండు ద్విచక్రవాహనాలను ఢీకొట్టింది. ఈప్రమాదంలో విద్యార్థిని జాస్వినికి స్వల్పగాయాలు కావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ రెండు వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

మ్యాన్ హోల్‌లో పడిన బాలుడు.. తీవ్రగాయాలు

సత్తుపల్లిరూరల్, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌పై నిర్లక్ష్యంగా వదిలేసిన మ్యాన్ హోల్‌లో ఓ బాలుడు పడడంతో తీవ్రగాయాలైన సంఘటన సత్తుపల్లిలో జరిగింది. స్థానిక జలగం నగర్‌కు చెందిన వెలగల రామకృష్ణ కుమారుడు సాయిఆదర్శ్ పోస్టాఫీస్ సెంటర్‌లో ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతుండగా సోమవారం రాత్రి ఈవినింగ్ స్టడీస్ అనంతరం సైకిల్‌పై ఇంటికి వెళ్తున్నాడు. అటవీ శాఖ, కార్పోరేషన్ కార్యాలయాల సమీపంలో ఫుట్‌పాత్‌పై మ్యాన్ హోల్‌పై సిమెంట్ బిళ్లలు డ్రైనేజీలో పడిపోగా చీకటిలో గమనించని ఆదర్శ్ ప్రమాదవశాత్తూ కిందపడడంతో తీవ్ర గాయాలవ్వగా సమీపంలోని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు. మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానాలు



వైరా, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ 14వ వార్డులో మంగళవారం జై గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రారంభించారు. గుగులోతు రాము, బాలు, బండారు అశోక్‌రాజు, బాణోతు మహేష్, సాయి మనోజ్, విశ్వతేజ, హేమంత్, సిద్దార్ద్, శ్రీకాంత్, ప్రవీణ్, తేజావత్ స్వామి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

వైరా, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వైరాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మహా ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. గత ఏడునెలల నుంచి పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుర్కు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. మా స్కాలర్‌షిప్ మాకివ్వాలని, స్కాలర్‌షిప్ బిక్ష కాదు, మా హక్కు. అంటూ ప్రదర్శనలో విద్యార్థులు నినాదాలు చేశారు. ఖమ్మంజిల్లాలో ముగ్గురు మంత్రులున్నప్పటికీ విద్యార్థులకు ఒరిగిందేమీ లేదని వెంటనే పెండింగ్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మౌనిక, శ్రావణి, కల్యాణి, తులసీ, విక్రమ్, శ్రీనాథ్, రవితేజ, కార్తీక్ పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాప్రదర్శన

పెసలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

వైరా, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాలో మార్క్‌ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసిన పెసలను రైతు సంఘం బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. గత నెల రెండోవారం నుంచి కురిసిన వర్షాలకు ఖరీఫ్ సీజన్‌లో వందలాది ఎకరాల్లో పెసర పంట కోయకుండానే పొలాల్లోనే పోయిందని తెలిపారు. నాయకులు చలపతిరావు, హరి వెంకటేశ్వరరావు, నర్సయ్య, కొల్లి నర్సింహారావు, కొమ్మూరి శ్రీనివాసరావు, గోపాలరావు, రవి, చిత్తారు మురళీ, రామకృష్ణ, గౌస్ పాల్గొన్నారు.

'కర్మయోగి అభియాన్'పై అవగాహన సదస్సు

కారేపల్లి సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో చేపట్టనున్న ఆది యోగికర్మ అభియాన్ కార్యక్రమంపై గ్రామస్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ గత నెల కలెక్టర్ కార్యాలయలంలో 28నుంచి30వరకు బీఎంటీ(బ్లాక్ మానిటరింగ్ ట్రైనిస్)లో శిక్షణ పొందిన అధికారులు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్టి జనాభ అతిధికంగా కలిగి ఉన్న గ్రామాలలో 17శాఖలకు సంబంధించిన కిందిస్థాయి అధికారులు సర్వేచేసి పూర్తి వారికి అవసరమైన సమస్యలను గుర్తించి పూర్తిస్థాయి నివేదికను ఎంపీడీవోకు అందజేయాల్సి ఉంటుందని ఎంపీడీవో శ్రీనివాస్రావు అన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

» భక్తి భావాన్ని చాటుకున్న మాజీ సర్పంచ్ మోహన్‌నాయక్

కల్లూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హనుమతండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయానికి తమ వంతుగా స్థానిక మాజీ సర్పంచు, కాంగ్రెస్ నాయకుడు ధరావత్ మోహన్‌నాయక్ ఆలయ కమిటీ వారికి రూ.1,00116 లక్షల నగదు విరాళంగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో నూతనంగా ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు గాను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లు కూడ ముందుకు రావటం పట్ల ఆలయ కమిటీ చైర్మన్ ధరవత్ రాందాసునాయక్, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పై విధంగా ఆలయ నిర్మిణాకి రూ.1,00116 లక్షల అందజేసిన మోహన్‌నాయక్‌కు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ తరుపున ధరవత్ బాలు, బాణోతు సూర, బానోతు శ్రీను, జరపాల రాములు, ధరావత్ రాము, ధరావత్ దేశ్యా పాల్గొన్నారు.



ఆలయ కమిటీకి విరాళం అందజేస్తున్న మోహన్‌నాయక్

ఓటర్ల జాబితాల ప్రదర్శన

పెనుబల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలను మండలంలోని 33గ్రామ పంచాయతీలు అలాగే మండల పరిషత్ కార్యాలయంలోని నోటీసు బోర్డులపై ప్రదర్శించామని ఎంపీడీవో అన్నపూర్ణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో జ్యోత్స్నదేవి, సిబ్బంది రంగారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కారేపల్లి సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని 41 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితాలను నోటీసు బోర్డులలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో పి.శ్రీనివాస్‌రావు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోపాటు అన్నిగ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఓటర్లు తమకు సంబంధించిన ఓట్లు ఉన్నాయా, వారికి సంబంధించిన వార్డులోనే ఉన్నాయా పరిశీలించుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందరుకూడా ఓటర్ల జాబితాలను వారి వారి పంచాయతీ కార్యాలయలలోనే ఉంటు ఏర్పాటే చేసిన్నట్లు తలెపారు. కార్యక్రమంలో సుపర్‌డెంట్ రమేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేంసూరు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుదిజాబితాను వేంసూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించారు. వేంసూరు మండలంలోని 26గ్రామపంచాయతీల్లో 36,992మంది ఓటర్లుగా గుర్తించి 244వార్డులుగా గుర్తించారు. దీనికి సంబంధించిన జాబితాను నోటీసు బోర్డుపై ప్రదర్శించినట్లు ఎంపీడీవో రాజారావు తెలిపారు. సిబ్బంది కల్పన, శాస్త్రీ, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.